


ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, బనగానపల్లె	- 9985411377

హంద్రీ నీవా ద్వారా 3,850 క్యూసెక్కుల నీరు తీసుకోవాలి.. కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణా జలాలు మళ్లించాలి..! ఇది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతిష్టాత్మకంగా రూ.2,640 కోట్లతో విస్తరణ పనులు చేపట్టారు. మట్టి పనులు 90 శాతానికి పైగా పూర్తి చేశారు. అయితే సీసీ లైనింగ్, షాట్ క్రెటింగ్ పనులు 40 శాతం కూడా పూర్తవ్వలేదు. రోడ్డు క్రాసింగ్ బ్రిడ్జిలు, స్ట్రక్చర్ల వద్ద లైనింగ్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. 17న సీఎం చంద్రబాబు హంద్రీ నీవాకు కృష్ణా జలాల ఎత్తిపోతను ప్రారంభించనున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిస్థాయిలో నీరు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. అది సాధ్యమేనా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ వివరాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు



3,850 క్యూసెక్కులు సాధ్యమేనా..?

- **రూ.1,970 కోట్లతో హంద్రీ నీవా విస్తరణ పనులు**
- **మట్టి పనులు 90 శాతానికి పైగా పూర్తి**
- **అసంపూర్తిగా లైనింగ్ పనులు**
- **17న కృష్ణా జలాలు ఎత్తిపోతను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

కర్నూలు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయం ఎగువన 40 టీఎంసీలు కృష్ణాజలాలు ఎత్తిపోసి రాయలసీమ జిల్లాల్లో 6.025 లక్షల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు ఇవ్వాలనే లక్ష్యంగా హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం చేపట్టారు. 1989లో ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తే.. 2004-05 నుంచి పనులు వేగంగా జరిగాయి. 8 ఏళ్లకు ఉమ్మడి కర్నూలు జిల్లా మాల్యాల లిఫ్ట్ నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయం వరకు ఫేజ్-1 కింద చేపట్టిన 0/00 నుంచి 216.30 కిలో మీటర్ల వరకు ప్రధాన కాలువ, ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి 2012 నవంబరులో ట్రయల్ రన్ విజయవంతం చేశారు. అయితే.. పదేళ్లుగా 2 వేల క్యూసెక్కులకు మించి నీరు తీసుకోలేని పరిస్థితి ఉంది. 2017-18లో అప్పటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం 3,850 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి వీలుగా రూ.1,030 కోట్లతో కాలువ విస్తరణ పనులు చేపట్టారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విస్తరణ అటకెక్కింది. ఐదేళ్లలో గంపెడు మట్టి కూడా తీయకపోగా, రూ.6,500 కోట్లలో 6 వేల క్యూసెక్కులకు విస్తరిస్తామంటూ మాయ మాటలతో మభ్యపెట్టారే తప్ప ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. మరి కూటమి ప్రభుత్వం వచ్చి ఇంత కాలమైనా ప్రధానమైన పనులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో 3,850 క్యూసెక్కులు సాధ్యమేనా..! అనే ప్రశ్న కూడా ఉంది. అయితే పనులను వేగవంతం చేయాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉన్నట్లు తెలుస్తోంది.



హంద్రీనీవా విస్తరణ పనులు

ప్రతిష్టాత్మకంగా విస్తరణ పనులు

హంద్రీనీవా కాలువ ద్వారా పూర్తిస్థాయి ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులు కృష్ణా జలాలు ఎత్తిపోసి కుప్పం బ్రాంచి కెనాల్‌కు మళ్లించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విస్తరణకు శ్రీకారం చుట్టింది. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మాల్యాల ప్రధాన ఎత్తిపోతల పథకం నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి రిజర్వాయర్ వరకు ప్రధాన కాలువ విస్తరణ బ్యాలెన్స్ పనులు ఫేజ్-1 కింద రూ.695 కోట్లతో చేపట్టారు. ప్యాకేజీ-1 కింద మాల్యాల ఎత్తిపోతల పథకం (పీహెచ్-1) అప్రోచ్ చానల్ సహా 0/0 నుంచి 88 కిలో మీటర్లు వరకు మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టింది. ప్యాకేజీ-2 కింద 88 నుంచి 216.30 కి.మీల వరకు వీపీఆర్-డీఎస్ఆర్ జాయింట్ వెంచర్ కింద చేపట్టారు. ఫేజ్-2లో భాగంగా 216.300 కి.మీటర్ల నుంచి 340.500 కిలో మీటర్ల వరకు ప్యాకేజీ-1,2,3 కింద రూ.456.54 కోట్లతో విశాఖకు చెందిన ఆర్‌వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - ఎల్‌సీసీ జాయింట్ వెంచర్, 340 కి.మీల నుంచి 400.500 కి.మీల వరకు ప్యాకేజీ-4,5 కింద రూ. 352.40 కోట్లతో కర్ణాటకకు చెందిన బీఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పనులు చేపట్టింది. పుంగనూరు బ్రాంచి కెనాల్ 0/00 కి.మీల నుంచి 75.050 కిలో మీటర్ల వరకు లైనింగ్ పనులు ప్యాకేజీ-6,7 కింద రూ.266.23 కోట్లతో ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రాటెక్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టింది. అలాగే.. కుప్పం బ్రాంచి కెనాల్ లైనింగ్ పనులు రూ.200 కోట్లతో చేపట్టారు. అంటే.. అగ్రిమెంట్ విలువ ప్రకారం రూ.1,970 కోట్లతో నంద్యాల జిల్లా మాల్యాల నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకు హంద్రీ నీవా విస్తరణలో భాగంగా మట్టి, సీసీ లైనింగ్, షాట్ క్రెటింగ్ పనులు చేపట్టారు.

పూర్తికాని సీసీ లైనింగ్

హంద్రీ నీవా 0/0 నుంచి 400.500 కిలో మీటర్లు వరకు ప్రధాన కాలువ, 0/0 నుంచి 75.050 కిలో మీటర్లు పుంగనూరు బ్రాంచి కెనాల్ విస్తరణ, సీసీ లైనింగ్ పనులు రూ.1,770.70 కోట్లతో చేపట్టారు. మట్టి పనులు 1.89 కోట్లు క్యూబిక్ మీటర్లు మట్టి పనులకు గాను 1.68 - 1.70 కోట్లు క్యూబిక్ మీటర్లు (90 శాతం), సీసీ లైనింగ్, షాట్ క్రెటింగ్ పనులు 80.61 లక్షల స్క్వేయర్ మీటర్లకు గాను 30-32 లక్షల స్క్వేయర్ మీటర్లు (40 శాతం) పూర్తి చేసినట్లు ఇంజనీర్లు పేర్కొన్నారు.



రోడ్డు క్రాసింగ్ వంతెనల వద్ద లైనింగ్ చేయని దృశ్యం

మిగతా 4వ పేజీలో

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ రంజిత్ బాషా



కర్నూలు కలెక్టరేట్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్‌పోర్ట్‌లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా పర్యటన ఏర్పాట్లు అంశంపై మంగళవారం కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి ఉదయం 11 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. అనంతరం అక్కడ నుంచి నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి నీరు విడుదల చేసిన తర్వాత పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారన్నారు. అనంతరం కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి విజయవాడ వెళ్తారన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డీఆర్వో వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామీణ వైద్యుల సదస్సు

కర్నూలు హస్పిటల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా గ్రామీణ వైద్యుల సదస్సును బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కేజీ గోవిందరెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని ఓమిని హస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీడీ జనార్దన్ హాజరు అవుతారన్నారు. నగరంలోని బిర్లా కాంపౌండ్ పక్కన ఉన్న శ్రీలక్ష్మి కల్యాణ మండపంలో ఈ సదస్సు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతుందని అన్నారు. మూడు వేల మంది దాకా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

- **రూ. 31.81 లక్షల ఎరువుల విక్రయం నిలుపుదల**



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ఆదోని అగ్రికల్చర్, జూలై 15(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఎరువుల దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. గుంటూరు కమిషనర్ కార్యాలయ సహాయ సంచాలకులు సుదర్శన్ రాజు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటప్రసాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నిలువలకు సంబంధించిన సరైన వివరాలు లేకపోవడంతో తాత్కాలికంగా రూ.31.80లక్షలకు ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్ రూ.11,34,437, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ రూ. 18,71,125, భువనేశ్వరి సీడ్స్ దుకాణంలోని రూ.1,76,300 విలువ గల ఎరువులను ఏడీఏ బాలవర్ధిని రాజు, ఏవో సుధాకర్ సమక్షంలో అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. వారు దుకాణాల్లోని స్టాక్ వివరాలు, పీవోస్ మిషన్‌కి ఉన్నాయన్నారు. యూరియాను ఎమ్మార్పీకి మించి అధికంగా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పురుగుల మందుకు తగిన రసీదు తీసుకోవాలన్నారు.

గంగ పారని కాల్వలు

- కూలిపోయిన టీజీ ప్రధాన కాల్వ సైడ్ వాల్
- తుప్పుబట్టిన బ్లాక్ చానెల్ తూము షట్టర్లు
- చివరి ఆయకట్టుకు అందని సాగునీరు
- 26, 27 బ్లాక్‌చానెళ్ల పనులు ప్రారంభం కాని వైనం

5

రూ. 37.9 లక్షలు స్వాధీనం

నందికొట్కూరు రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి మంగళవారం పరిశీలించారు. అల్లూరు గ్రామంలో గల హెలీప్యాడ్‌ను పరిశీలించాక, మల్యాల ఎత్తిపోతల పథకాన్ని కలెక్టర్ రాజకుమారి, జేసీ విష్ణుచరణ్, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి సందర్శించారు. హంద్రీ నీవా కాలువలో

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

హెలిప్యాడ్‌ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, మాండ్ర



అల్లూరులో హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, మాండ్ర

జరుగుతున్న లైనింగ్ పనులను కూడా వారు పరిశీలించారు. ఈ నెల 17న సీఎం చంద్రబాబు నాయుడు మల్యాల ఎత్తిపోతల నుంచి నీరు విడుదల చేసి జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. హంద్రీ నీవా కాలువలో ఫేస్ 1, ఫేస్2 కింద 554 కిలో మీటర్ల మేర జరుగుతున్న కాలువ లైనింగ్, వెడల్పు పనులను పరిశీలిస్తారు.

గ్రామాల పరిశుభ్రతకే 'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్'

- ప్రజలతో మమేకమై అవగాహన కల్పించండి
- జడ్పీ సీఈవో నాసర రెడ్డి

ఓర్వకల్లు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్' నిర్వహిస్తోందని జడ్పీ సీఈవో జి.నాసర రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసులు కలిసి ఆయన మండలంలోని లొద్దిపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ వాహనం మీ ఇంటి వద్దకు వస్తుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. చెత్త సేకరణపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా గ్రామ సమాచారాన్ని కోరినప్పుడు ఏ విధంగా సమాధానం ఇవ్వాలో ప్రజలకు వివరించారు. గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి తడి, పొడి చెత్తను సక్రమంగా వేరు చేస్తున్నారా అని గ్రీన్ అంబాసిడర్లను ప్రశ్నించారు. జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థుల హాజరు, 'తల్లికి వందనం' జాబితా, రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో మంచినీటి సరఫరా ట్యాంకు వద్ద క్లోరినేషన్ తేదీలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జడ్పీ సీఈవో ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.



చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

అక్రమ రిజిస్ట్రేషన్లపై ఉప లోకాయుక్త ఆగ్రహం

వేర్వేరు కేసుల్లో సబ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్‌కు ఇంక్రిమెంట్ల నిలుపుదల

కర్నూలు లీగల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): నిషేధిత ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అవకతవకలకు పాల్పడిన అనంతపురం జిల్లా గుత్తి సబ్ రిజిస్ట్రార్ ఎస్.మహబూబ్ అలీపై రాష్ట్ర ఉప లోకాయుక్త చర్యలు తీసుకుంది. గతంలో ఆయన కర్నూలు జిల్లా కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ యూడీసీగా పనిచేశారు. ఆ సమయంలో అక్రమంగా నిషేధిత ఆస్తుల రిజిస్టర్లను పరిశీలించకుండా ఆస్తులకు తక్కువగా వెలకట్టి ప్రభుత్వానికి నష్టం చేకూరేలా వ్యవహరించారని కర్నూలు బంగారుపేటలోని రాక్‌వుడ్ మెమోరియల్ హైస్కూలుకు చెందిన బీపీ జాన్ ఫిర్యాదు దాఖలు చేశారు. దీంతో రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని ఆదేశాల మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ విచారించి అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనని తన నివేదికలో పేర్కొన్నారు. ఆ తర్వాత అనంతపురం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రభుత్వ నిబంధనల మేరకు సబ్ రిజిస్ట్రార్‌పై మేజర్ పెనాల్టీగా 5 ఇంక్రిమెంట్లను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరో కేసులో బి.తాండ్రపాడు గ్రామ సర్వే నెం. 16/2ఎ1లోని ప్రభుత్వ భూమినికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన కర్నూలు సీనియర్ అసిస్టెంట్ ఎం. హజ్మిజాకు రెండు ఇంక్రిమెంట్లను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కేసులో ఫిర్యాది మురళీధర్ రెడ్డి ఉప లోకాయుక్త తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో ఫిర్యాదు ముగిస్తూ రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని ఆదేశాలు జారీ చేశారు.

ఘనంగా జయతీర్థుల ఆరాధనోత్సవాలు

- **బంగారు రథంపై ఊరేగించి ప్రత్యేక పూజలు**

మంత్రాలయం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పూర్వపు గురువులు జయతీర్థుల ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీమఠంలో జయ తీర్థుల బృందావన చిత్రపటానికి సుబుధేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల మధ్య బృందావన చిత్రపటానికి నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, విశేష పంచామృతాభిషేకం నిర్వహించి బంగారు, వెండి ఆభరణాలతో పాటు, పట్టు వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి చిత్రపటాన్ని బంగారు రథంపై అధిష్టించి సుబుధేంద్ర తీర్థులు మహా మంగళహారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణం చుట్టూ అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఊంజల మంటపంలో వెండి ఊయలలో స్వామివారిని ఉంచి పూజలు చేశారు. పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. పండితులచే జయతీర్థుల విజయ గాథలపై ప్రవచనాలు చేశారు. పూర్ణబోధ పూజా మందిరంలో సంస్థాన పూజలో భాగంగా మూలరాములకు విశేషంగా బంగారు ఆభరణాలతో అభిషేకం చేశారు. ఈపూజలను కన్నులారా తిలకించిన భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. వేలాది మంది పాల్గొన్న భక్తులకు పీఠాధిపతి శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్ఆచార్, పవన్ ఆచార్, విజయేంద్రాచార్, ఆనందతీర్థ ఆచార్, గౌతమ్ ఆచార్, గోపాలకృష్ణస్వామి, వరదేంద్రాచార్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



బంగారు రథానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి

ENDOWMENTS DEPARTMENT
Sri Chennakesava Swamy Temple
Orvakal (V&M), Kurnool District.
e-Procurement Tender
NIT.No.ENDOW-ADMNOWRK/13/2025-JA(B1)-KNL Dt: 23-06-2025
E-Tenders are invited through the e-Procurement portal for **1) Re-Erection of Dwajasthambam 2) Construction of Garuda Mandapam and Providing Dwarapalakas with the granite stone vigraham.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria and submission guidelines.
Executive Officer

సందర్భమేదైనా ఆంధ్రజ్యోతి ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతి లో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



ఆంధ్రజ్యోతి యాడ్స్ ద్వారా తెలియజేయండి.
ప్రకటనల కొరకు సంప్రదించండి. 99854 02121
ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి. 99854 11364



రుద్రవరం మండలం ఆలమూరులో సాగు చేసిన అరటి

బీమాతో ధీమా

- పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- బీమా నమోదుకు నెలాఖరు దాకా అవకాశం.. కొన్ని పంటలకు ఆగస్టు 15 వరకు..
- ఆనందంలో అన్నదాతలు

నంద్యాల ఎడ్యుకేషన్/రుద్రవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోకుండా రైతులకు పంటల బీమా కొంత ఊరటనిస్తుంది. ఊహించని విపత్తుల వల్ల ఉత్పన్నమయ్యే పంటనష్టానికి గురైన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రక్షణ కవచమనే చెప్పవచ్చు. జిల్లాలో పీఎంఎఫ్‌బీవై పథకం కింద 10 పంటలు ఎంపికయ్యాయి. వరి, మొక్కజొన్న, కంది, మినుము, మిరప, జొన్న, సజ్జలు, కొర్ర, ఆముదం ఉల్లి పంటలకు బీమా సౌకర్యం కల్పించారు. వరి పంటకు మినహా ఇతర పంటలకు బీమా చేయించడానికి ఈనెల 31 వరకు అవకాశం ఉంది. వరితో పాటు వాతావరణ ఆధారిత బీమా పథకం కింద జిల్లాలో పత్తి, వేరుశనగ, నిమ్మ, అరటి పంటలకు బీమాకు నమోదు చేసుకోవడానికి ఆగస్టు 15వరకు అవకాశం ఉంది. వరికి గ్రామాన్ని యూనిట్‌గా, అరటి, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, కంది, మినుము, మిరప పంటలకు మండలాన్ని యూనిట్‌గా, జొన్న, సజ్జలు, కొర్రలు, ఆముదం, ఉల్లి పంటలను జిల్లా యూనిట్‌గా తీసుకున్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో పంటల బీమాపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీమా సౌకర్యం కల్పించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రీమియం వివరాలివి..



వరి పంటకు రైతు హెక్టారుకు రూ.2వేలు ప్రీమియం చెల్లిస్తే రూ.లక్ష బీమా వర్తిస్తుంది. మొక్కజొన్నకు రూ.1650 చెల్లిస్తే రూ.82,500, కంది పంటకు రూ.1000 చెల్లిస్తే రూ.50వేలు, మినుము పంటకు రూ.475లు చెల్లిస్తే రూ.47,500 బీమా వర్తిస్తుంది. అలాగే మిరపకు హెక్టార్‌కు రూ.7200 చెల్లిస్తే రూ.2,25,000, జొన్నకు రూ.475 చెల్లిస్తే రూ.47,500, సజ్జ, కొర్ర, ఆముదం పంటలకు రూ.400లు చెల్లిస్తే రూ.40వేలు బీమా వర్తిస్తుంది. ఉల్లి పంటకు హెక్టార్‌కు రూ.1125 చెల్లిస్తే రూ.1,12,500, అరటికి రూ.6875 చెల్లిస్తే రూ.1,37,500, పత్తికి రూ.4వేలు చెల్లిస్తే రూ.లక్ష, వేరుశనగకు రూ.1400 చెల్లిస్తే రూ.70వేలు బీమా వర్తిస్తుంది.

కావాల్సిన పత్రాలు

రైతులు బీమా ప్రీమియంను స్థానిక రైతు సేవా కేంద్రాల్లో చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధీకృత కంపెనీగా వ్యవహరిస్తుండగా, వాతావరణ ఆధారిత బీమా పథకానికి అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా అధీకృత కంపెనీగా వ్యవహరిస్తోంది. రైతులు వారి ఆధార్ కార్డు, సొంత భూములు కల్గిన రైతులు అయితే పొలం పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, స్థానిక వ్యవసాయ సహాయకులు ఇచ్చిన పంట ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకెళ్లి బీమా కోసం నమోదు చేయించుకోవాలి. కౌలుదారులు వాటితో పాటు వారికి ప్రభుత్వం అందజేస్తున్న కౌలుకార్డును తీసుకెళ్లి బీమా చేయించుకోవాలి.



రుద్రవరంలో సాగు చేసిన వేరుశనగ

నాలుగు ఎకరాల్లో అరటి సాగుచేశా



నాలుగు ఎకరాల్లో అరటి పంటను సాగు చేశా. ప్రభుత్వం బీమా వర్తింపజేయడం సంతోషంగా ఉంది. గతంలో బీమా లేక నష్టపోయాం. ఈ సారి బీమా వర్తించడంతో ధైర్యంగా పంట సాగుకు ముందడుగు వేశా.

● దస్తగిరి, ఆలమూరు, రుద్రవరం మండలం

బీమా చేయించుకోవాలి



పంట వేసిన ప్రతి రైతు తప్పకుండా ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలి. అధిక వర్షాలతో కాని, విపత్తులతో కాని పంటలు నష్టపోయినప్పుడు బీమా రైతుకు ఎంతో అండగా నిలుస్తుంది. ప్రతి రైతు సేవాకేంద్రంలోనూ, పొలం పిలుస్తోంది కార్యక్రమంలోనూ బీమాపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

● వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయాధికారి, నంద్యాల

వైసీపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- పులివెందులలో సైతం జగన్‌కు ఓటమి ఖాయం
- 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు అర్బన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): పేర్నినాని లాంటి నాయకులు చంద్రబాబును అప్రతిష్ఠ పాలు చేయాలని ఎన్నికుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మేమే అధికారంలోకి వస్తామంటూ ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్నారని, వారు అధికారంలోకి రావడం ఓ కల మాత్రమేనని, పులివెందులలో సైతం జగన్ ఓటమి ఖాయమన్నారు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేక పోయారని ఆరోపించారు. టీడీపీ హయాంలో వచ్చిన పరిశ్రమలను సైతం రాష్ట్రం నుంచి తరిమేశారన్నారు. కొడాలి నాని, వల్లభ నేని వంశీలకు ఏగతి పట్టిందో.. నీకు కూడా అదే గతి పడుతుందని పేర్ని నానిని హెచ్చరించారు. అవాక్కులు.. చెవాక్కులు పేలడం మానుకోవాలని హితవు పలికారు.

మల్లన్న సన్నిధిలో మాజీ సీఈసీ రాజీవ్‌కుమార్

నంద్యాల కల్చరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జునస్వామి, అమ్మవార్ల దర్శనం కోసం మంగళవారం మాజీ సీఈసీ రాజీవ్‌కుమార్ శ్రీశైలం వచ్చారు. ఆయన స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, ఈవో శ్రీనివాసరావు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.



మాజీ సీఈసీ రాజీవ్‌కుమార్‌కు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఈవో

ప్రమాదాల పడవ ప్రయాణం

- నిషేధించినా నదిలో మరబోట్లు తిప్పుతున్న నిర్వాహకులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పట్టించుకోని అధికారులు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



మరబోటులో ప్రయాణం చేస్తున్న ప్రజలు

కొత్తపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పడవ ప్రయాణం ప్రమాదమని తెలిసినా.. ఆంధ్ర, తెలంగాణవాసులకు తప్పడం లేదు. ప్రభుత్వం మరబోట్లను నిషేధించినప్పటికీ ఇరు ప్రాంతాల బోట్ల నిర్వాహకులు ఇష్టానుసారంగా మరబోట్లు తిప్పుతునే ఉన్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరం నుంచి సోమశిల వరకు శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో కృష్ణానదిలో వందలాది మంది ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మరబోట్లలో, పుట్టిల్లో ప్రమాదపు అంచున పడవ ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని పాతమాడుగుల, కొత్తపల్లి, సింగరాజుపల్లి, ముసలిమడుగు, ఎర్రమఠం, గుమ్మడాపురం, కపిలేశ్వరం, కొక్కెరంచ, లింగాపురం తదితర గ్రామాల ప్రజలకు ఆవలి ప్రాంతమైన తెలంగాణ ప్రాంతంలోని కొల్లాపురం, సోమశిల, మల్లేశ్వరం, సింగోటం, పెంటపల్లి, మంచాలకట్ట, కొప్పునూరు తదితర గ్రామాల్లో బంధుత్వాలు ఉన్నాయి. నదీ ప్రయాణం వీరికి దూరం కలిసి వస్తుంది. ఈ కారణంతో అనుమతి లేని మరబోట్లలో ప్రమాదపు అంచున ప్రయాణిస్తున్నారు. దీన్ని సాకు చేసుకొని సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని లైఫ్ జాకెట్లు లేకుండా హోరెత్తే నది మీద మర బోట్ల నిర్వాహకులు అటూ ఇటూ తిప్పుతున్నారు. గతంలో పగిడ్యాల మండలం నెహ్రూనగర్ ప్రాంతం నుంచి 2007 జనవరి 18న సింగోటం జాతరకు పడవ ప్రయాణం చేస్తూ 67 మంది మృతి చెందారు. అలాగే 2015 డిసెంబరులో పుట్టి ప్రయాణం చేస్తూ జానాల గూడేనికి చెందిన ముగ్గురు గిరిజనులు మృత్యువాత పడ్డారు. 2017 శివరాత్రి రోజున కొత్తపల్లి మండలంలోని సింగరాజుపల్లికి చెందిన నిండు గర్భిణీ పుట్టి ప్రయాణంలో మృతి చెందింది. ఇలా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కలెక్టర్ అనుమతి లేకుండా మరబోట్లు తిప్పితే సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇరు ప్రాంతాల మరబోట్ల నిర్వాహకులు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలోని కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు ఎన్‌హెచ్-167కే రహదారి నిర్మాణం జరిగితే ఈ ప్రాంతం వారికి ప్రమాదకరమైన పడవ ప్రమాదం తప్పుతుంది. ఇరు రాష్ట్రాలను కలిపే తీగల వంతెన కూడా రూ.1000 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితమే నిధులు మంజూరు చేయించినప్పటికీ ఇంకా కాలయాపన చేస్తున్నారే తప్ప.. పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మర బోట్లను అడ్డుకొని, తక్షణమే సిద్ధేశ్వరం వంతెన నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



సంగమేశ్వరం నుంచి సోమశిల వరకు పడవలో ప్రయాణం చేస్తున్న ప్రజలు

మరబోట్లు తిప్పితే చర్యలు తప్పవు

సంగమేశ్వరం-సోమశిల మధ్య అనుమతి లేకుండా మరబోట్లు తిప్పితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కలెక్టర్ మరబోట్లు తిప్పరాదని ఆదేశాలు జారీ చేశారు. అయినా మర బోట్లు నిర్వాహకులు తిప్పుతున్నారని మా దృష్టికి వచ్చింది. మర బోట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

- ఉమారాణి, తహసీల్దార్

కృష్ణానదిపై వంతెన నిర్మించాలి



సంగమేశ్వరం, సోమశిల మధ్య ప్రభుత్వం వంతెన నిర్మాణం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలి. మరబోట్లలో ప్రయాణం చేస్తూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రభుత్వం మర బోట్లు నిషేధించినప్పటికీ కొందరు పరిమితికి మించి ప్రయాణికులను మరబోట్లలో ఎక్కించుకుని తిప్పుతున్నారు.

- నక్కస్వాములు, సీపీఎం మండల నాయకుడు

3,850 క్యూసెక్కులు సాధ్యమేనా..?



హంద్రీనీవా మెయిన్ కెనాల్ 29 కి.మీ.ల వద్ద ఇదీ పరిస్థితి

3వ పేజీ తరువాయి

ఫేజ్-1 కింద ఉమ్మడి కర్నూలు జిల్లాలో మేజర్‌గా మట్టి పనులు చేస్తే, ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో లైనింగ్ పనులు చేపట్టారు. ఫేజ్-1 పరిధిలో 90 శాతం మట్టి పనులు, 17-18 శాతం లైనింగ్ పనులు, ఫేజ్-2లో 87 శాతం మట్టి, 43-45 శాతం సీసీ లైనింగ్ పనులు పూర్తి చేశారు. ముఖ్యంగా సింగిల్ లైన్ రోడ్ బిడ్జి (ఎస్‌ఎల్‌ఆర్‌బీ), అండర్ టన్నెల్ (యుటీ), క్రాస్ మ్యాసరి క్రాస్ డ్రైనేజీ (సీఎంసీడీ).. వంటి నిర్మాణాలు (స్ట్రక్చర్స్) వద్ద రెండు వైపులు సుమారు 50 మీటర్ల వరకు లైనింగ్ తప్పకుండా చేయాల్సి ఉందని ఇంజనీర్లు అంటున్నారు. జరిగిన పనులు పరిశీలిస్తే.. కీలకమైన స్ట్రక్చర్స్ వద్ద 75-80 శాతం లైనింగ్ పనులు చేయలేదు. ఆ ప్రాంతంలో వెలాసిటీ (నీటి ప్రవాహ వేగం) తగ్గిపోయే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం లక్ష్యం మేరకు 3,850 క్యూసెక్కులు తీసుకోవడం సాధ్యమేనా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలను ఒప్పించేందుకు పూర్తి స్థాయి 3,850 క్యూసెక్కులు ఎత్తిపోస్తే కాలువ గట్లకు ప్రమాదం లేకపోలేదని అంటున్నారు. వివిధ నిర్మాణాల వద్ద సీసీ లైనింగ్ చేస్తే 3 వేల నుంచి 3,500 క్యూసెక్కులు తీసుకునే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. వాస్తవంగా జూన్ ఆఖరిలోగా విస్తరణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా కాగా.. వివిధ కారణాల వల్ల ఈ నెల 25 వరకు పొడిగించారు.

17న సీఎం చంద్రబాబు రాక

శ్రీశైలం ఎగువ నుంచి హంద్రీ నీవా కాలువకు కృష్ణా జలాలు ఎత్తిపోసేందుకు ఈ నెల 17 సీఎం చంద్రబాబు రానున్నారు. ఈ మేరకు అధికారులు సీఎం పర్యటన ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీ పర్యటన తరువాత చంద్రబాబు జిల్లాకు రానున్నారు. విస్తరణ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దాదాపు మూడు నెలల్లో 90 శాతం మట్టి పనులు పూర్తి చేయడం జలవనరుల శాఖలో ఒక రికార్డని ఇంజనీర్లు పేర్కొన్నారు. పనులు మొదలు పెట్టిన తరువాత సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడమే కాకుండా వారం వారం సమీక్షించి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించారు.

పూర్తిస్థాయిలో నీరు ఎత్తిపోస్తాం

హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులు 90 శాతానికిపైగా పూర్తి చేశాం. లైనింగ్ పనులు కొంత చేయాల్సి ఉంది. పూర్తిస్థాయిలో 3,850 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు సన్నాహాలు పూర్తి చేశాం. ఎలాంటి ఇబ్బంది లేకుండా లక్ష్యం మేరకు నీటిని లిఫ్ట్ చేస్తాం. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పనులు చేపట్టింది. తక్కువ సమయంలో విస్తరణ పనులు పూర్తి చేయడం ఇంజనీరింగ్ చరిత్రలో ఒక రికార్డు. - పాండురంగయ్య, ఎస్ఈ, హంద్రీ నీవా సర్కిల్-1, కర్నూలు:

ప్యాకేజీల వారిగా పురోగతి (మట్టి పనులు క్యూబిక్ మీటర్లు, లైనింగ్ స్క్వేయర్ మీటర్లు, లక్షల్లో)

ప్యాకేజీలు	మట్టి పనులు			లైనింగ్ పనులు		
	లక్ష్యం	చేసింది	శాతం	లక్ష్యం	చేసింది	శాతం
ఫేజ్-1: అప్రోచ్ ఛానల్, 0/0 నుంచి 216.300 కిలో మీటర్లు						
ప్యాకేజీ-1	37.79	32.90	87.00	5.61	2.10	37.40
ప్యాకేజీ-2	84.97	76.88	90.51	14.13	1.25	8.90
మొత్తం	122.76	109.78	89.42	19.74	3.35	16.97
ఫేజ్-2: 216.300 నుంచి 400.500 కి.మీలు, పుంగనూరు బ్రాంచి కెనాల్ 0/0 - 75.050 కి.మీలు						
ప్యాకేజీ-1	6.87	7.95	115.72	14.08	7.28	51.68
ప్యాకేజీ-2	4.45	4.92	110.60	7.94	4.72	59.44
ప్యాకేజీ-3	6.28	5.97	95.06	9.66	5.65	58.40
ప్యాకేజీ-4	7.28	7.98	109.68	3.87	1.25	32.40
ప్యాకేజీ-5	14.20	10.95	77.10	10.14	2.79	27.50
ప్యాకేజీ-6	9.08	6.26	69.00	4.84	1.49	30.72
ప్యాకేజీ-7	18.18	14.12	77.70	10.34	3.48	33.62
మొత్తం	66.34	58.15	87.65	60.87	26.66	43.79
మొత్తం	189.10	167.93	88.80	80.61	30.01	37.22



పంట రక్షణకు వినూత్న ఆలోచనలు

పొలాల్లో పులిబొమ్మ, ఖాళీ మద్యం సీసాల ఏర్పాటు



చాగలమర్రిలో పసుపు పంట పొలంలో ఏర్పాటు చేసిన పులిబొమ్మ

చాగలమర్రి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో పంట పొలాలకు అడవి పందులు, ఇతర జంతువులు, పక్షుల బెడద తీవ్రంగా ఉంది. అందుకని రైతులు వినూత్న ప్రయోగం చేశారు. చాగలమర్రిలోని కూలూరు రహదారిలో పసుపు పంట పొలంలో ఓ రైతు పులి బొమ్మను ఏర్పాటు చేశాడు. దీన్ని చూసి అడవి పందులు ఆ వైపు రావడం మానేశాయి. చిన్నవంగలి గ్రామ రహదారిలో మొక్కజొన్న పంట కాపాడుకునేందుకు రైతు వేప చెట్టుకు ఖాళీ మద్యం సీసాలను వేలాడదీశాడు. ఈ సీసాలు గాలికి కదిలి శబ్దం చేయడంతో పక్షులు, జంతువులు రావడం లేదు. ఇలాంటి చర్యల వల్ల మంచి ఫలితం వస్తోందని రైతులు పేర్కొన్నారు.



చిన్నవంగలి రహదారిలో వేప చెట్టుకు వేలాడదీసిన ఖాళీ మద్యం సీసాలు

కోర్టు భవన నిర్మాణానికి చర్యలు

• జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్ది



అధికారులు, న్యాయవాదులతో న్యాయాధికారి కబర్ది

బనగానపల్లె, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పురాతన భవనంలో కొనసాగుతున్న బనగానపల్లె కోర్టుకు నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్ది పేర్కొన్నారు. మంగళవారం కోర్టు భవనాన్ని డోన్ ఆర్డీవో నరసింహులు, తహసీల్దార్ నారాయణరెడ్డి, న్యాయమూర్తులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఖాజాహుస్సేన్, శ్రీనివాసమూర్తి, పరశురామిరెడ్డి, మాధవరెడ్డి, అబ్దుల్‌ఖైర్ తదితరులు పాల్గొన్నారు.

బ్లేడుతో మనవడి దాడి.. తాత మృతి

బనగానపల్లె, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో మనవడు బ్లేడుతో తాతపై దాడిచేయగా అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన బనగానపల్లె పట్టణంలో చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. బీసీ కాలనీకి చెందిన హుస్సేన్(72) కాళ్లు, చేతులు సరిగ్గా పనిచేయడం లేదు. దీంతో కుమారుడి వద్ద ఉంటున్నాడు. మంగళవారం మద్యం మత్తులో ఇంటికి చేరుకున్న మనవడు మంచంలో ఉన్న తాత హుస్సేన్‌పై బ్లేడుతో విచక్షణా రహితంగా దాడిచేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమార్తె సుకూన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బాల్య వివాహం చేసిన నలుగురిపై కేసు నమోదు

మంత్రాలయం, జూలై 15(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహం చేసిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివాంజల్ తెలిపారు. వివరాలు.. రాయచూరు జిల్లా ఆశాపూర్ గ్రామానికి చెందిన ఓ బాలిక (15)కు మంత్రాలయంలో గతఏడాది ఆగస్టు 28న బాల్య వివాహం జరిపించారు. దీంతో రాయచూరు మహిళా పోలీస్‌స్టేషన్‌లో 2025 జూన్ 12న సీడీపీవో మహిళా సూపర్‌వైజర్ తాహెరా సుల్తాన్ ఫిర్యాదుచేశారు. ఈమేరకు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కర్నూల్ ఎస్పీకి రాయచూరు పోలీసులు కేసును బదిలీచేశారు. వివాహం జరిగిన ప్రాంతం మంత్రాలయం కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం బాల్య వివాహం జరిపించిన పెళ్లికూతురు, పెళ్లికొడుకు తల్లిదం డ్రులు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డెంగీ అనుమానిత లక్షణాలతో మహిళ మృతి

నందవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన ఓ మహిళ డెంగీ అనుమానిత లక్షణాలతో మృతి చెందారు. వివరాలివీ.. ఆనందమ్మ ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. జ్వరం తగ్గకపోవడంతో ఎమ్మిగనూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు సోమవారం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు డెంగీ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. అయితే చికిత్స పొందుతూ మహిళ మంగళవారం మృతి చెందారు.

ఇష్టం లేని పెళ్లి నిశ్చయించారని..

• యువతి బలవన్మరణం

పాములపాడు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఇష్టంలేని పెళ్లి నిశ్చయించారని ఉరేసుకొని ఓ యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన మండలంలోని ఇస్కాల గ్రామంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సురేశ్‌బాబు తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన మల్లయ్య, వరలక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నాడు. పెద్ద కుమార్తె మానస(20)కు పెళ్లి నిశ్చయించారు. మరో నెల రోజుల్లో వివాహం చేసేందుకు తేదీని ఖరారు చేశారు. వివాహం ఇష్టం లేక పోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పాణ్యం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): స్కూటర్‌ను ఐషర్ వాహన ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. ఈ ఘటన మండలంలోని తమ్మరాజుపల్లె సమీపంలో మంగళవారం చోటుచేసుకున్నట్లు పాణ్యం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన శ్రీనివాసరావు, భారతి(46) దంపతులు. వీరు స్కూటర్‌పై పాణ్యం నుంచి కర్నూలుకు వెళ్తున్నారు. ఐషర్ వాహనం వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. భారతి అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాసరావుకు గాయాలు కాగా నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. భారతి పుట్టినిల్లు పాణ్యం కావడంతో నెల రోజుల క్రితం వారు ఇక్కడికి వచ్చారు. శ్రీనివాసరావు కిడ్నీ సమస్యతో వైద్య పరీక్షల నిమిత్తం కర్నూలుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతురాలికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తుగ్గలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కడమకుంట్ల మజరా రోళ్లపాడు తండా సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తెలిపిన మేరకు.. మంగళవారం సాయంత్రం రోళ్లపాడు గ్రామానికి చెందిన రామవత్ చిన్న కృష్ణనాయక్ పొలంలో మృతదేహం కనిపంచడంతో రైతులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి వైద్యశాలకు తరలించారు. మృతుడి ఒంటిపై నీం రంగు షర్టు, పంచె ధరించడాడని, సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చని ఎస్ఐ తెలిపారు.

రూ. 37.9 లక్షలు స్వాధీనం



నగదును చూపుతున్న డోన్ అర్బన్ సీఐ ఇంతియాజ్ బాషా

డోన్ టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కర్నూలు నుంచి బెంగళూరుకు ఇంటర్‌సిటీ ప్రైవేట బస్సులో నంద్యాలకు చెందిన షేక్ అన్వర్ నుంచి రూ. 37.9 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా డోన్ అర్బన్ సీఐ ఇంతియాజ్‌బాషా తెలిపారు. మంగళవారం డోన్ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఎన్‌హెచ్-44 జాతీయ రహదారి మ్యాక్స్-4 హోటల్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా నంద్యాలకు చెందిన షేక్ అన్వర్ బ్యాగులో ఎటువంటి పత్రాలు లేని నగదును గుర్తించినట్లు తెలిపారు. వ్యాపార నిర్వహణకు సంబంధించిన డబ్బు అని ఆ వ్యక్తి చెప్పినట్లు పోలీసులు తెలిపారు. సరైన పత్రాలు లేదా ఆధారాలు చూపితే నగదు ఆ వ్యక్తికి అందజేస్తామని, లేకపోతే ఆదాయ పన్ను అధికారులకు అప్పజెప్పుతామని పోలీసులు చెప్పారు. సీఐ రాకేశ్, అర్బన్ ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ మమత ఉన్నారు.

గంగ పారని కాల్వలు

• కూలిపోయిన టీజీ ప్రధాన కాల్వ సైడ్ వాల్
• తుప్పుబట్టిన బ్లాక్ చానెల్ తూము షట్టర్లు
• చివరి ఆయకట్టుకు అందని సాగునీరు
• 26, 27 బ్లాక్ చానెళ్ల పనులు ప్రారంభం కాని వైనం



తెలుగుగంగ ప్రధాన కాల్వలో రాళ్లు, మట్టి కుప్పలు

రుద్రవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలుగుగంగ ప్రాజెక్టు నంద్యాల జిల్లా రైతాంగానికి వర ప్రసాదిని. 1980లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, ఏపీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తమిళనాడు ముఖ్యమంత్రి మారుతూరు గోపాలన్‌రామచంద్రన్ తెలుగుగంగను ప్రారంభించారు. చెన్నై నగరానికి తాగునీరు, రాయలసీమ ప్రాంతానికి సాగునీరు శ్రీశైలం జలాశయం నుండి శ్రీశైలం బ్యాక్ వాటర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు నుంచి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా అందించడమే లక్ష్యం. కానీ ఈ కాలువలో ప్రస్తుతం నీరు పారడం లేదు. దీంతో రైతుల ఆశలు అడియాశలయ్యాయి. తెలుగుగంగ ప్రధాన కాల్వ వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుంచి సుమారు 406 కి.మీ. నిర్మాణం చేపట్టి చెన్నై కాల్వలకు అనుసంధానం చేశారు. నంద్యాల జిల్లాలో 96.14 కి.మీ. పొడవునా గంగ ప్రధాన కాల్వ విస్తరించి ఉంది. కానీ దీని ప్రధాన కాల్వతో పాటు బ్లాక్ చానెళ్ల నిర్వహణ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది.

తుప్పుబట్టిన గంగ బ్లాక్ చానెల్ తూము షట్టర్లు..

తెలుగుగంగ ప్రధాన కాల్వ నుంచి ఉప కాల్వలకు నీరు విడిచేందుకు బ్లాక్ చానళ్ల తూములు ఏర్పాటు చేశారు. బ్లాక్ చానెళ్ల తూముల గేట్లు తుప్పుబట్టిపోయాయి. నిర్వహణ కరువవడంతో ఈ గేట్లు సక్రమంగా పనిచేయలేదు. ఇలాగైతే నీటి సరఫరా ఎలా అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయం దగ్గరలోనే ఉంది.

1,14,500 ఎకరాల్లో ఆయకట్టు

నంద్యాల జిల్లాలో తెలుగుగంగ ప్రధాన కాల్వ కింద ఆయకట్టు 1,14,500 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ జిల్లాలో 96.14 కిమీ పొడవు ఉంది. మొత్తం 39 బ్లాక్ చానెళ్లు ఉన్నాయి. వీటిలో 1, 1ఆర్, 15ఎ, 15బి కాల్వలతో 39 బ్లాక్ చానెళ్లు ఉన్నాయి.

చివరి ఆయకట్టు భూములకు అందని సాగునీరు..

తెలుగుగంగ ప్రధాన కాల్వలో భాగంగా బ్లాక్ చానెళ్ల నుంచి చివరి ఆయకట్టుకు సాగునీరందడంలేదని ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు రుద్రవరం మండలంలో చిలకలూరు, బి. నాగిరెడ్డిపల్లె, మందలూరు, చందలూరు, జంబులదిన్నె గ్రామాల రైతులకు సాగునీరు అందకపోవడంతో ఈసారి పంటలు ఎండిపోయాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో సాగునీరందక పంటలు ఎండిపోయాయి. అలాగే 26, 27 బ్లాక్ చానెళ్ల పనులు ఇంత వరకు ప్రారంభించలేదు. 2005లోనే పనులు ఆపివేశారు. ఇంత వరకు ఆ బ్లాక్ చానెళ్ల పనులు ప్రజాప్రతినిధులకు అధికారులకు పట్టలేదు.

కూలిన గంగ ప్రధాన కాల్వ గట్లు సైడ్‌వాల్

గంగ ప్రధాన కాల్వలో భాగమైన బ్లాక్ చానెల్ సమీపంలో సైడ్‌వాల్ కూలిపోయింది. బసాపురం సమీపంలో సైడ్‌వాల్స్ దెబ్బతిన్నాయి. శ్రీరంగాపురం సమీపంలోని గేట్ల వద్ద ప్రధాన కాల్వలో చెత్త చెదారం నిండిపోయింది.

బ్లాక్ చానెళ్ల గట్టు బలహీనం

గంగ బ్లాక్‌ఛానళ్ల గట్టు బలహీనంగా మారాయి. గండ్లు పడితే రైతులే పూడ్చుకోవలసిన పరిస్థితి. కాల్వ గట్ల వెంట వెళ్లేందుకు కూడా కంపచెట్లు పెరిగిపోయాయి. ఎక్కడ పడితే అక్కడ కోతకు గురై బలహీనంగా మారాయి. నీరు పూర్తి స్థాయిలో వదిలేందుకే లేదు. కారణం.. కాల్వగట్లు బలహీనంగా ఉన్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే చివరి ఆయకట్టుకు సాగునీరందడం లేదని రైతుల ఆవేదన. అధికారులకు ప్రజాప్రతినిదులకు ఎన్నిసార్లు విన్నవిం చినా పెడచెవిన పెడుతున్నారు తప్ప బ్లాక్ చానెళ్ల గట్లకు మరమ్మతులు చేయడం లేదు. శాశ్వతంగా చేయడంలేదని రైతుల వాదన.

శిథిలమైన బ్లాక్ చానెళ్లు

బ్లాక్ చానెళ్లలో సిమెంటు పనులు శిథిలమయ్యాయి. సిమెంటుతో నిర్మించిన తూముల రంధ్రాలు, సైడ్ గోడలు దెబ్బతిన్నాయి. వాటిని అధికారులు పట్టించుకోలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఇలాగైతే గంగ నీరు పారేదెలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టుల వద్ద సిమెంటుతో నిర్మించిన దిమ్మెలు పగిలి శిథిలమై కాల్వల్లో పడిపోయాయి.

గంగమ్మ చెరువుకు నీరు చేరడంలేదు



తెలుగుగంగ 19వ బ్లాక్ చానెళ్ల నుంచి గంగమ్మ చెరువుకు నీరు చేరడంలేదు. అప్పనపల్లె సమీపంలో ఉపకాల్వకు తరచూ గండ్లు పడుతున్నాయి. గండ్లు పడకుండా కాల్వకు శాశ్వతమైన మరమ్మతులు చేయాలి. గంగమ్మ చెరువుకు నీరందించి రైతులను ఆదుకోవాలి.

సింగతల మహేంద్రరెడ్డి, రైతు, కొండమాయపల్లె


రైతులకు సాగునీరందించేందుకు కాలవలు సిద్ధం చేయాలి



రైతులకు ఖరీఫ్ సీజన్‌లో ఆయకట్టు భూములకు సాగునీరందించేందకు కాల్వలకు మరమ్మతు చేయించాలి. కాల్వగట్లు బలహీనంగా ఉన్నాయి. కాల్వల్లో ఉన్న సిమెంటు పనులు దెబ్బతిని నీరు పారడం లేదు. వీటికి మరమ్మతు చేయించి చివరి ఆయకట్టుకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సీజనులో చివరి ఆయకట్టుకు సాగునీరందడం లేదు. **- కల్లె మహేశ్వర్‌రెడ్డి**



రుద్రవరం సమీపంలో కోతకు గురైన 20వ బ్లాక్ చానెల్



తుప్పుబట్టిన 21వ బ్లాక్ చానెల్ షట్టర్

స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరిగేనా?

• అధికార పార్టీ కార్పొరేటర్లు బరిలో ఉంటారా?



కర్నూలు న్యూసిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థకు సంబంధించి స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక జరిగేనా అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఇదే నెలలో 18న నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు ఇప్పటి వరకు ఎన్నికపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. గత సంవత్సరం జూలై 18 నుంచి 24 వరకు నామినేషన్లను స్వీకరణ, సాయంత్రం స్వీకరించిన వారి పేర్లను నోటీసు బోర్డులో ఏర్పాటు చేయడం, 25న పరిశీలన, 28న విత్‌డ్రా అని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

అనివార్య కారణాల వల్ల ఆగస్టు 1న ఎన్నికలు జరిగాయి. గత సంవత్సరం కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వైసీపీ నుంచి టీడీపీలోకి సుమారు 9 మంది కార్పొరేటర్లు చేరారు. దీంతో ఎలాగైనా టీడీపీ నుంచి కమిటీలో స్థానం సంపాదించాలని నలుగురు కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా వైసీపీ నుంచి ఐదుగురు నామినేషన్ వేశారు. మొత్తానికి గత స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో టీడీపీ నాయకులు ఒక్క సభ్యున్ని కూడ గెలిపించుకోలేక పోయారు. మొత్తం వైసీపీ సభ్యులకే ఎన్నికయ్యారు. ప్రస్తుతం అదే జరిగే ఏమిటనే సందిగ్ధంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నగర పరిధిలో కూటమి కార్పొరేటర్లు ఓటమి చెందితే ఎలా అని కొందరు ప్రశ్నించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే 2026లో కార్పొరేషన్ ఎన్నికలు జరిగితే ప్రస్తుతం ఎన్నుకున్న సభ్యులకు కేవలం 8 నెలల మాత్రమే కాలపరిమితి ఉంటుంది. దీని కోసమే ఇప్పటి వరకు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎన్నికపై అధికార పార్టీ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల నిబంధనల ప్రకారమే అధికారులు స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

భార్యను హత్య చేసిన భర్త

నంద్యాల టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లాలోని అబాండతాండాకు చెందిన కవిత(30)ను భర్త శివకృష్ణ మంగళవారం దారుణంగా హత్య చేశాడు. తాలుకా పోలీసులు తెలిపిన వివరాలివీ.. కవితకు శివకృష్ణతో గత 15 ఏళ్ల క్రితం వివాహమైంది. మంగళవారం కవిత ఓ వ్యక్తితో గదిలో ఉండడం చూసిన భర్త శివకృష్ణ ఇద్దరిపై కర్రతో దాడి చేశాడు. భార్య అక్కడికక్కడే మృతిచెందింది. బాలాంజినేయులు అనే వ్యక్తి తప్పించుకుని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో సరెండర్ అయ్యాడు. అనంతరం శివకృష్ణ తాలుకా పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. శివకృష్ణ, కవిత దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. తాలుకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ సర్జరీకి పెరిగిన ఆదరణ

• కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ • ఘనంగా వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డే



సుశ్రుతుడి విగ్రహానికి పులమాలలు వేస్తున్న సూపరింటెండెంట్


కర్నూలు హాస్పిటల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ సర్జరీ వైద్యానికి ఆదరణ పెరిగిందని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ అన్నారు. మంగళవారం వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.కే. వెంకటేశ్వర్లు, జీజీహెచ్ ప్లాస్టిక్ సర్జరీ హెచ్‌వోడి డాక్టర్ మంజులా బాయి ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజీలోని సుశ్రుతుని విగ్రహానికి పూలమాలలు వేశారు. కాలిన రోగుల విభాగంలో ఏర్పాటుచేసిన సదస్సులో కేఎంసీ ప్రిన్సిపాల్ మాట్లా డుతూ శరీరంలోని లోపాలను వైకల్యాలను సరిచేయడానికి, పుట్టుకతో వచ్చిన లోపాలు, గాయాలు, కాలిన గయాలను సరి చేయడానికి అధునిక యుగంలో ప్లాస్టిక్ సర్జరీ ఎంతో కీలంగా మారిందన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూలై 15న ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వరల్డ్ ప్లాస్టిక్ డేను నిర్వహిస్తూ వైద్యులు చేస్తున్న కృషిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ సర్జరీ హెచ్‌వోడీ డాక్టర్ మంజులా బాయ్ మాట్లాడుతూ తల వెంట్రుకల నుంచి అరికాళ్ల వరకు ప్లాస్టిక్ సర్జరీ విభాగం అనేక మంది రోగులకు సేవలు అందించిందన్నారు. అనంతరం ప్లాస్టిక్ సర్జరీ సీనియర్ ప్లాస్టిక్ డాక్టర్ భానుమూర్తి కర్నూలు మెడికల్ కాలేజీ లైబ్రరీ పుస్తకాల కోసం రూ. 25వేలను విరాళంగా అందించారు. కర్నూలు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సాయి సుధీర్, డాక్టర్ హరిచరణ, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రకాష్, ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్ రాజా రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విజయ్, చంద్రమౌళి, సింధూ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

పని వేళలు పాటించాలి

• ఆర్‌యూ ఉద్యోగులకు సర్క్యులర్ జారీ చేసిన వీసీ
• తాజాగా ఏడుగురికి మెమో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కర్నూలు అర్బన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): "ఇష్టారాజ్యం" అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈనెల 11న ప్రచురింతమైన కథనానికి ఆర్‌యూ వీసీ వెంకట బసవరావు స్పందించారు. విశ్వవిద్యాలయం ఉద్యోగులు పని వేళలు పాటించాలని సర్క్యుల్ జారీ చేశారు. ప్రతి ఉద్యోగి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం దాకా విధుల్లో ఉండాల్సిందేనని, ఇకపై హెచ్‌వోడీలు పర్యవేక్షణ చేపడతారని అందులో పేర్కొన్నారు. తాజాగా సోమవారం ఓ నాన్ టీచింగ్ ఉద్యోగి ఆస్పత్రిలో ఆంజియోగ్రామ్ చేయించుకుంటూ మరో వైపు విధుల్లో కొనసాగినట్లు సంతకాలు చేసిన హాజరు పట్టికతో కూడిన రిజిస్ట్రార్ సంతకాల కాపీలు వాట్సాప్ గ్రూప్‌ల్లో చక్కర్లు కొట్టాయి. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఉపకులపతి ఏడుగురు ఉద్యోగులకు మెమో జారీ చేసినట్లు వర్సిటీ పాలనా విభాగం అధికార్లు తెలిపారు.



అన్నికులాల సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో,** నంద్యాల జిల్లా. సెల్ : **87908 44959.** (2వ సంబంధాలు కలవు)

AJL-236643

CHANGE OF NAME

I, **MOHAMMED HANEEF** (Old Name) S/o. Mohammed Ismail Sab, H/o Nooreen Bee R/o. H.No:18/1219-12-20-B, 1st Floor, Shakthi Nagar, Yemmiganur-518360, Kurnool dist, AP., I have changed my name as **SHAIK MAHAMMAD HANEEF** (New Name) S/o.Mohammed Ismail Sab, H/o Shaik Nurin Bhi

AJL-236710

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237905

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు చిన్న ప్రకటన పెద్ద స్పందన Contact: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.

99854 02121

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

99854 11364

వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు

కమిషనర్ విశ్వనాథ్



బిర్లాగేట్ వద్ద వెండింగ్ జోన్లను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): నగరంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, బిర్లా కాంపౌండు, సి.క్యాంపు ప్రాంతాల్లో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. అలాగే పాతనగరం చిదంబరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్‌మియ్య భవనాన్ని సందర్శించారు. అంతకు ముందు శ్రీరామ్‌నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ రహదారులపై ట్రాఫిక్ ఏర్పడకుండా వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమి షనర్ సతీష్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వరరెడ్డి, బిల్డింగ్ సూపర్‌వైజర్ అంజాద్ బాషా పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలను తగ్గించాలి



చనుగొండ్లలో సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు

గూడూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): మాతా శిశు మరణాలను తగ్గించాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. మంగళవారం గూడూరు పీహెచ్‌సీ పరిధిలోని చనుగొండ్ల గ్రామ సచివాలయంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తనిఖీ చేశారు. డాక్టర్ రఘు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల్లో ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అఫ్సాన్ మొహమ్మద్ ఫాతిర్, సామాజిక ఆరోగ్య అధికారి జయసరిత, ఆరోగ్య కార్తకర్తలు సోమేశ్వరి, రాజారావు, ప్రాజెక్టనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకుడు

కర్నూలు న్యూసిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌ను ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బతుకన్న మా ట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులు చేసే నగర పాలక కాం ట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కమిషనర్‌ను కలిసి నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నగర అధ్యక్షుడు ఆర్. ప్రతాప్, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆర్. సురేష్ ఉన్నారు.

నేడు 'బుద్ధుడితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన

కర్నూలు కల్చరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో 'బుద్ధునితో నా ప్రయా ణం' నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు నాగమ్మ పూలే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు తెలిపారు. ఈ ప్రదర్శనతో గౌతమ బుద్ధుడు, అంబేడ్కర్ గురించిన అనేక విషయాలు తెలుస్తాయని వారు తెలిపారు.

వేలం నోటీసు

In the Court of the prl Dist Judge - Kurnool.
EP.150/22 in O.S. 35/2017
Smt. R.Arunamma ... DHr
V/s
S.Narayana Reddy ... JDr

పై అర్జిదారు కనపరచిన JDr నుండి తనకు రావలసిన డిక్రీ బాపతు బాకీ పైకం 16-12-2021 నాటికి రూ. 22,09,596-00లు రాబట్టుకొనుటకు, JDr స్వాధీన అనుభవంలో గల షెడ్యూలు దాఖలా స్థిరాస్థిలో 1/4వ భాగం కోర్టు వారి ద్వారా జప్తు చేయించి, వేలమునకు కోరి ఉంటున్నది. కనుక సదరు స్థిరాస్థి 4-8-25వ తేదీ పై కోర్టులో వేలము జరుగునున్నది. ఈ వేలంలో పాల్గొన దలచిన సవాలుదార్లు వేలపు షరతులకులోనై 04-08-25వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వయముగా హాజరై జరుగు బహిరంగ వేలములో పాల్గొనవలసిందిగా ఈ వేలం ప్రకటన మూలకంగా తెలియపరచడమైనది.

SCHEDULE

House site situated with the Registration and Sub Registration Dist of Kurnool and with in limits of Kurnool ward No.87 near by Lectures Colony in Sy No.**722/1** and **718** of Kallur Village in the approved lay out LP No **13/80** Laxmaiah Nagar, Plot bearing No.**19**, demolished house No.**87/790** with open site, out of it 1/4th Joint Share belongs to this JDr (S.Narayana Reddy)
Bounded by : East: Plot No.29, **West:** 33' wide Road, **North:** Plot No.18, **South:** Plot No.20,
open site Measurements
East to West : 70 feet (21.3360 Mts)
North to South : 40 Feet (12.1920 Mts)
Full Extent : **2800** Sq Feet or **311.1** Sq.yards
out of it **1/4** th joint share belongs to the JDR
Ameena Value Rs. 48,00,000-00
Market Value Rs. 9,34,000-00
DHr Value Rs. 5,00,000-00
కోర్టువారి ఉత్తర్వు మేరకు
A. Sivaramaiah, B.Sc., B.L.,
Advocte, H.No: 62/28 Fort,
Kurnool, Cell:94404 19369

'కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడంలేదు'

కర్నూలు న్యూసిటీ, జూలై 15(ఆంధ్ర జ్యోతి): నగరంలోని గడియారం ఆసుపత్రిలో వైద్యులు కుటుంబ నియం త్రణ (కు.ని) ఆపరేషన్లు చేయడం లేదని సీపీఎం నాయకుడు పి.ఇక్బాల్ హుస్సేన్ ఆరోపించారు. మంగళ వారం పాతబస్తీ సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఇటీవల కుటుంబ నియం త్రణ వైద్యులు బదిలీ కావడంతో కొత్తగా నియమించిన వైద్యులకు శిక్షణ లేకపో వడంతో ఆపరేషన్లు చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. సమావేశంలో నగర కార్యదర్శివర్గసభ్యులు ఎస్ఎండీ షరీఫ్, అబ్దుల్‌దేశాయ్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో పోస్టులను భర్తీ చేయాలి

కర్నూలు హస్పిటల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు సాయి ప్రదీప్ కోరారు. మంగళ వారం జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. కడప రిజినల్ డైరెక్టర్ దృష్టికి సమస్య తీసుకెళ్తామని, ఆస్పత్రికి ప్రతి రోజు 3వేల మంది రోగులు వస్తుంటారని, ఇక్కడ నాలుగు క్లర్క్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల ప్రభావం రోగులపై పడుతోం దన్నారు.

హైటెన్షన్

● ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలు
● భయాందోళనలో ప్రజలు

కల్లూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): నగరంలో పలు కాలనీల్లో నివాస సముదాయాలపై హైటెన్షన్ లైన్ వెళుతోంది. ప్రమాదకరమైన విద్యుత్ తీగల కింద సుమారు 25 నుంచి 30 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. నగరంలోని విద్యుత్ భవన్ బళ్లారి చౌరస్తా సమీపంలో సంపత్‌నగర్, శివయ్యనగర్, తిలక్‌నగర్, జంపాల శివయ్యనగర్, న్యూశ్రీనివాస నగర్, గణేష్‌నగర్, నిర్మల్‌నగర్, చింతల మునినగర్, శివప్పనగర్, ఈశ్వరప్పనగర్, ముజ ఫర్‌నగర్, ఫరూకీనగర్, శరీన్‌నగర్ కాలనీల్లో ఇళ్ల మీదుగా హైటెన్షన్ లైన్లు వెళ్తున్నాయి. గతంలో ముజఫర్‌నగర్‌లో ఓవ్యక్తి డిష్‌వైర్ సరిచేయ డానికి మిద్దెపైకి వెళ్లి కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు. కొన్నేళ్ల కిందట చింతలమునినగర్‌లో మిద్దెపై దుస్తులు ఆరబెట్టేందుకు వెళ్లిన మహిళను కరెంట్ తీగలు లాగేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలిందని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి జనావాసాలపై ఉండే హైటెన్షన్ విద్యుత్ తీగలు తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

పట్టించుకోవడం లేదు..

విద్యుత్‌శాఖ అధికారులు ప్రమాదం జరిగినప్పుడు మినహా మిగతా సమయాల్లో ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలకు వచ్చే ప్రజాప్రతినిధులకు సమస్యను విన్నవిస్తున్నా.. చూస్తాం చేస్తాం అని చెప్పి వెళ్లిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యుత్ లైన్లు మార్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. విద్యుత్‌శాఖ, నగరపాలక సంస్థ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నిత్యం భయాందోళన నడుమ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



బళ్లారి చౌరస్తా సమీపంలో ఇళ్లపై వెళ్తున్న విద్యుత్ తీగలు

వినతులు ఇస్తూనే..

ఏళ్ల తరబడి ఈప్రాంతంలో నివాసం ఉంటున్నాం. అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతులు ఇస్తూనే ఉన్నాం. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. కాలనీల్లో ఇళ్లపై హైటెన్షన్ లైన్లు వెళ్లడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన.

● సీహెచ్. సాయిబాబా, ముజఫర్‌నగర్

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కర్నూలు అర్బన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): డిగ్రీ అడ్మిషన్లు వెం టనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలై 3 నెలలు కావస్తున్న ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమౌతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం డిగ్రీ ఆన్‌లైన్ విధానం ద్వారా లక్షలాది మంది విద్యార్థులు తమకు ఇష్టమైన డిగ్రీ కళాశాలల్లో చేరలేక పోయారని, మేజర్, మైనర్ విధానం ద్వారా చాలా మంది విద్యా ర్థులు తమకు నచ్చిన గ్రూప్‌లను ఎంచుకోలేకపోయారని, వెంటనే అడ్మిషన్లు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, నాయకులు అబూబకర్, సాయి ఉదయ్, అమర్, రామకృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

విద్యుత్ ఏఈకి సీపీఎం నాయకుల వినతి



విద్యుత్ ఏఈకి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కల్లూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఏ.కృష్ణ, బి.మధు డిమాండ్ చేశారు. మంగళవారం కల్లూరు మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే పగలగొట్టండి అని పిలుపునిచ్చిన నారా లోకేశ్ అధికారంలోకి రాగానే మీటర్లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏడాది కాలంలోనే దాదాపు రూ.15వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నా యన్నారు. కార్యక్రమంలో పందిపాడు శ్రీనివాసులు, పెద్దపాడు గోపి, యేసురాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కల్లూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): 36వ వార్డు పెద్దపాడులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం కార్యదర్శి గోపి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గోపి మాట్లాడుతూ కర్నూలు నగర పాలక సంస్థలో పెద్దపాడు గ్రామం వీలినమై ఐదేళ్లు పూర్తి అయిందని, గ్రామంలో తాగునీటి, డ్రైనేజీ, రోడ్ల తదితర సమస్య లతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం పెద్దపాడు సచివాలయ అడ్మిన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యేసు రాజు, శ్రీను, కృష్ణ, భీమేష్, రాముడు, లోకేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ విరాళం



మైక్ సెట్ అందిస్తున్న ఉపాధ్యాయుడు హరికిషన్

కోడుమూరు రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలం లోని ఆమడగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు హరికిషన్ అనే ఉపాధ్యాయుడు మైక్ సెట్ విరాళంగా అందించారు. హరికిషన్ గత 8 ఏళ్లుగా పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు పని చేశాడు. ఇటీవల జరిగిన బదిలీల్లో కల్లూరు మండలం పెద్దకొట్టాలకు హరికిషన్ బదిలీపై వెళ్లారు. అయితే హరికిషన్ పాఠశాలపై తనకున్న మమకారంతో రూ.12వేలు వెచ్చించి మైక్‌సెట్ అందించారు. దీంతో హెచ్ఎం అనంతయ్య యాదవ్ హరికిషన్‌ను ఘనంగా సన్మానించారు.

క్రీడల రాజధానిగా కర్నూలుకు గుర్తింపు రావాలి

గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకరశర్మ

కర్నూలు స్పోర్ట్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): క్రీడల రాజధానిగా కర్నూలుకు క్రీడాకారులు గుర్తింపు తీసుకురావాలని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి.శంకరశర్మ అన్నారు. మంగళవారం నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అట్యా పాట్యా ఎంపిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూలు నగరంలో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తోందని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొన డం అభినందనీయమని అన్నారు. ఈ పోటీల్లో జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో పెండేకంటి ఇంగ్లీషు మీడియం స్కూలు (ప్రథమ), ఓర్వకల్లు ఏపీ మోడల్ స్కూల్ (ద్వితీయ), కేశవరెడ్డి స్కూల్ (తృతీయ) స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో ఓర్వకల్లు కేజీబీవీ (ప్రథమ), మంత్రాలయం కేజీబీవీ (ద్వితీయ), తుగ్గలి కేజీబీవీ (తృతీయ) స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో జిల్లా అట్యా పాట్యా సంఘం కార్యదర్శి రత్నమయ్య, చిన్న సుంకన్న పాల్గొన్నారు.



క్రీడాకారిణికి జ్ఞాపికను అందజేస్తున్న డాక్టర్ శంకరశర్మ

ఎన్నికల విధుల్లో బీఎల్‌వోల పాత్ర కీలకం



బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్న ఆంజనేయులు

ఓర్వకల్లు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధుల్లో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమని తహసీల్దార్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని పొదుపు భవన్‌లో బీఎల్‌వోలకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. వీరికి ఏఈఆర్‌వో ఆంజనేయులు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ విద్యాసాగర్ మాట్లాడుతూ బీఎల్‌వోలు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల అభ్యర్థనలు సమీక్షించి, డోర్ టూ డోర్ పద్ధతిలో వివరాలు సేకరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూలై 17 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ, డిటీ సతీష్‌కుమార్, వీఆర్వోలు స్వామన్న, మౌలిబాషా, వెంకటలక్ష్మి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మిలీనియమ్ బాప్టిస్టు చర్చి స్విలర్ జూబ్లీ వేడుకలు

కర్నూలు న్యూసిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉద్యోగనగర్‌లోని మిలీనియమ్ బాప్టిస్టు చర్చి స్విలర్ జూబ్లీ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌సీఎం బిషప్ చర్చి రెవ డా.జోహానేస్ గోరంట్ల ముఖ్యఅతిథిగా హాజరై దైవ సందేశాన్ని అందించారు. సీనియర్ సంఘ కాపరి రెవ.డా. విజయ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం నంద్యాల జిల్లా దైవ సేవకులను సన్మానించారు. కార్యక్రమంలో జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, పాస్టర్ రవికుమార్, రెవ.కే.జే. విజయకుమార్, ఏడీఏ లింకన్, సుమంత్ కుమార్, మణి మంజుల, లహస్త్రయ్య పాల్గొన్నారు.

పర్యవేక్షణ కరువు

● మున్సిపల్ కొత్త భవనానికి ప్రధాన ద్వారానికి పెట్టని గేటు
● చోరీకి గురి అవుతున్న విలువైన సామగ్రి?
● పట్టించుకోని అధికారులు



గేటు లేకపోవడంతో ఖాళీగా దర్శనమిస్తున్న స్థలం

కర్నూలు న్యూ సిటీ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయ ఆవరణలోని కొత్తగా నిర్మిస్తున్న నూతన భవనానికి పర్యవేక్షణ కరువైంది. భవన నిర్మాణ సమయంలో ఉపయోగించే విలువైన సామగ్రిని ఇతరులు ఎత్తుకెళ్లే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా కార్యాలయం వెనుక భాగాన నూతన భవనానికి వెళ్లే దారిలో గేటు ఏర్పాటు చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉంది. ఉదయం, రాత్రి సమయాల్లో అజ్ఞాత వ్యక్తులు ఎవరు వస్తున్నారు.. ఎవరు వెళ్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో భవనానికి గేటు లేకపోవడంతో ఉపయోగించే విలువైన సామగ్రిని రాత్రి సమయాల్లో దొంగలు ఎత్తుకెళ్లే ప్రమాదముందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు రకాల సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లిన కూడాఅధికారులు గోప్యంగా ఉంచారని కొందరు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి గేటు ఏర్పాటు చేయడంతో పాటు నైట్‌వాచ్‌మన్‌ను నియమిస్తే పర్యవేక్షణ ఉంటుంది.



భవనం వద్ద విలువైన సామగ్రి

ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి

● రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
● లక్ష్మీనగర్‌లో 'తొలి అడుగు'

కర్నూలు అర్బన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరంలోని 24వ వార్డులోని లక్ష్మీనగర్‌లో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఏయే పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీజీ భరత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు వయస్సునుద్దేశించి వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఇప్పటికే ప్రజలు వీరికి 11 సీట్లు ఇచ్చారని, ఇలాంటి వైఖరి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో అవికూడా రావని అన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: ఎమ్మెల్యే దస్తగిరి

సి.బెళగల్: చంద్రబాబుతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి అన్నారు. మంగళవారం మండలంలోని శింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాల్లో సుప రిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిమ్మప్ప, పౌలు, భాస్కర్, కొత్తకొట హరి, బీమన్న, ఎంపీటీసీ ఈరన్నగౌడు, చరణ్‌గౌడు, సోముగౌడు పాల్గొన్నారు.



సి. బెళగల్‌లో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

ఏడాదిలో గాడిలో పడిన పాలన: ఎమ్మెల్యే గౌరు చరిత

ఓర్వకల్లు: వైసీపీ పాలనలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండలంలోని ఎన్.కొంతలపాడు, గుట్టపాడు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, మధుసూదన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గుట్టపాడు శ్రీరాములు, చంద్ర పెద్దస్వామి, శ్రీనివాసులు, సుధాకర్‌రావు, రాంభూపాల్‌రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగి రెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మీ కాంతారెడ్డి, వెంకటేశ్వర్వర్లు, ఏసేపు, గుట్ట పాడు చిన్న అయ్యస్వాములు, హరిరాము, విజేయుడు, రసూల్, పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం సుభిక్షం: మల్లెల రాజశేఖర్

టీడీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాము, అన్వర్‌బాషా, వడ్డె రాముడు, నాగభూషణం శెట్టి, రామ గోవిందు, నారాయణ, షమీవుద్దీన్, వేణు, షమీర్ పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో ప్రజలకు కరపత్రాన్ని అందిస్తున్న మంత్రి టీజీ భరత్



ఎన్. కొంతలపాడులో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత



హుస్సేనాపురంలో కరపత్రాన్ని అందిస్తున్న మల్లెల రాజశేఖర్

నిధుల స్వాహాపై విచారణ

వెల్దుర్తి, జూలై 15(ఆంధ్రజ్యోతి): పంచాయతీ నిధులను స్వాహా చేశారన్న ఆరోపణలపై డీఎల్‌పీవో లక్ష్మి మంగళవారం విచారణ చేశారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్ము ను సొంత అవసరానికి వాడుకున్నారని ఫిర్యాదులు అందాయని విచారణ చేసి నివేదిక తయారు చేస్తామని డీఎల్‌పీవో తెలిపారు.

చంద్రబాబుతోనే గ్రామాభివృద్ధి



కరపత్రాలు ఇస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

ఆలూరు, జూలై15(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కమ్మరచేడు, మూసా నహల్లి, మనెకుర్తి, అంగసకల్, ఎ. గోనేహాల్ గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. దేవేంద్ర, చంద్రారెడ్డి, నేమకల్ రవి, కేశన్న, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

వెల్దుర్తి, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగి పీ4 కింద ఓ కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని డీఎల్‌డీవో రమణారెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుహాసినమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ-4 బంగారు కుటుంబ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మూడు రకాలుగా ఆర్థికంగా, నైపుణ్యాభివృద్ధికి సహకారం, ఇతర నైపుణాల్యను అభివృద్ధి చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో రవికిశోర్ పాల్గొన్నారు. అనంతరం డీఎల్‌డీవో వెల్దుర్తి, నార్లాపురం గ్రామాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. తడి చెత్త, పొడిచెత్త వేరుచేసి ఎరువు తయారుచేయాలని సూచించారు. వెల్దుర్తిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యదర్శి లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమణారెడ్డి

చెత్తతో సంపద సృష్టే ధ్యేయం

దేవనకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో చెత్త నుండి సంపద సృష్టించడమే ధ్యేయంగా పంచాయతి అధికారులు కృషి చేయాలని డీపీవో జి. బాస్కర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ జరుగుంతా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాయం వద్ద వర్మీ కంపోస్టు కేంద్రాన్ని పరిశీలించి, పంచాయతి రికార్డులను తనికీ చేశారు. డీప్యూటీ ఎంపీడీవో గోపాల్, పంచాయతి కార్యదర్శి రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆలూరు డంప్‌యార్డును పరిశీలిస్తున్న డీపీవో

డంప్ యార్డుతో పంచాయతీకి ఆదాయం

ఆలూరు: చెత్త సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని సమకూరుస్తామని డీపీవో భాస్కర్ తెలిపారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, పన్ను వసూళ్లలో వెనకబడి ఉన్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్‌యార్డును పరిశీలించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



సిబ్బందికి సూచనలు చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఆదోని టౌన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య శాఖ జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి డా ఉమా, డీపీవో విజయరాజు సూచించారు. మంగళవారం ఇందిరా నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. స్థానిక ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి ఆరాతీశారు. మాతా శిశు మరణాలు నివారించాలన్నారు. అనంతరం సాయిబాబా నగర్‌లో క్షేత్ర స్థాయిలో పర్యటించి గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల వివరాలను రికార్డుల పరంగా పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డా పృథ్వీరాజ్, సూపర్వైజర్ మేరీ, ఎఎన్‌ఎంలు గాయత్రి, లక్ష్మీ పాల్గొన్నారు.

ఎల్లెల్సీకి జలహారతి

హాలహర్వి, జూలై 15(ఆంధ్రజ్యోతి): దిగువ కాలువకు చేరుకున్న తుంగభద్రమ జలాలరే టీబీ బోర్డు డీఈ హసేన్‌బాషా, ఎల్‌ఎల్‌సీ డీఈ షఫీవుల్లా మంగళవారం జలహారతి ఇచ్చారు. టీడీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, కన్వీనర్ సుధాకర్, కురువ మల్లన్న, ఎస్‌ఐ మారుతి, ఏఈలు కిరణ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

ఆదోని, జూలై15(ఆంధ్రజ్యోతి): ఆదోని పురపాలక సంఘాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని టీడీపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి కోరారు. మంగళవారం పురపాలక మంత్రి నారాయణను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆదోని చరిత్రను గుర్తించి పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని కోరామన్నారు. యూజీడీ ఏర్పాటు చేసి, 8 గ్రామాలను కలుపుతూ రింగురోడ్డు నిర్మాణించాలని కోరానన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



మంత్రి నారాయణతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

తుగ్గలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. మంగళవారం ముక్కెల్ల, మారెళ్ల గ్రామాల్లో పర్యటించారు. చెత్తను ఎక్కడపితే అక్కడ వేయవద్దని, ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు తవ్వుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, మనోహర్ ఉన్నారు.

లీకేజీతో దెబ్బతిన్న దారి



దుప్పనగుర్తి వద్ద పైపు లైను లీకేజీతో పారుతున్న నీరు

దేవనకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుప్పనగుర్తి వద్ద పైపులైన్ లీకేజీతో దారి దెబ్బతింది. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి డోన్ పట్టణానికి వేసిన పైపులైనుకు లీకేజీలు పడ్డాయి. దీంతో నీరు పారి రోడ్డుపై ఉన్నతారు లేచిపోయింది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మండల కేంద్రంలోని 14వ వార్డు ఐజీనగర్‌లో పంచాయతీ సిబ్బంది గుంత తీసి పూడ్చకుండా వదిలేశారు. దీంతో ఈ దారిలో నడవాలంటే పాదచారులు వాహనదారులు భయపడుతున్నారు. తాగునీటి వాల్వు కోసం రెండు వారాల కిందట గుంత తవ్వి, పనిపూర్తయినా అలాగే వదిలేయడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలోనే పాఠశాలలు ఉన్నాయని విద్యార్థులు ప్రమాదాల బారిన పడకముందే పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. - వెల్దుర్తి

ఇనాంగా వారసత్వ భూములు

- అన్నదాత సుఖీభవ, ఇతర పథకాలకు దూరం
- ఆలూరు మండలంలో రైతుల అవస్థలు



రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇస్తున్న రైతులు(ఫైల్)

ఆలూరు, జూలై15(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం చేసిన రీసర్వేతో రైతులు అవస్థలు పడుతున్నారు. వారసత్వ భూములను ఆన్‌లైన్‌లో ఈనాం భూములుగా చూపుతుండటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఆలూరు మండలంలో తుంబలబీడు, కమ్మరచేడు, ముద్దనగేరి, కురువళ్లి, కరిడిగుడ్డం, మరకట్టు గ్రామాల్లో దాదాపు 700 మందికి పైగా రైతులకు రుణాలు మంజూరు కావడం లేదు.

అన్నదాత సుఖీభవకు దూరం

ఆన్‌లైన్‌లో వారసత్వ భూములు సైతం ఇనాం భూములుగా చూపుతుండటంతో 'అన్నదాత సుఖీభవ' పథకం అందడం లేదు. తమ భూములను వారతస్వ భూములుగా మార్చాలని రైతులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

అందని ప్రభుత్వ పథకాలు

రుణాలు రీ షెడ్యూల్ కావు. కొత్త రుణాలు అందవు. బీమా చేసే అవకాశం లేకపోవడంతో పంట నష్ట పరిహారం అందదు. అన్నదాత సుఖీభవకు దూరం. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికాలు అందవు. ఈ భూములను విక్రయించే అవకాశం లేదు.

జేసీ దృష్టికి తీసుకెళ్లాం



రీ సర్వే చేసిన గ్రామాల్లో తమ వారసత్వ భూములు ఇనాం భూములుగా అడంగల్‌లో చూపుతున్నట్లు రైతులు ఫిర్యాదు చేశారు. సమస్యను జేసీ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. **- విజయ్‌కుమార్, డీటీ, ఆలూరు.**

సమస్యల పరిష్కారమే ధ్యేయం



చాకలివీధిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పత్తికొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని బలిజవీధి, బొల్లంగేరి, చాకలి వీధి ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నాయకులు సురేష్‌కుమార్, వెంకటపతి, పర్లశ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, బత్తినలోక్‌నాథ్ ఉన్నారు. అనంతరం కొండగేరిలో కౌలుపీర్లను ఎమ్మెల్యే దర్శించుకుని చదివింపులు చేశారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



ప్రచారం నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం

ఆలూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలోని కోయనగర్, కురువల్లి గ్రామాల్లో 'సుపరిపాలన తొలి అడుగు' నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై తెలుసుకున్నారు. తల్లికి వందనం అమలు చేసినందుకు చిన్నారులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కురువ జయరాం, కన్వీనర్ వల్లి, శీనప్ప, కురువ హనుమప్ప, బెంగళూరు కిషోర్ పాల్గొన్నారు.

కౌలు కార్డులు తీసుకోవాలి

తుగ్గలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌలు రైతులు కార్డులు తీసుకోవాలని ఏవో సురేశ్ యాదవ్ సూచించారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహిచారు. పీఎం కిసాన్, కౌలు రైతు కార్డులు, అన్నదాత సుఖీభవ పెండింగ్ రైతుసేవాల కేంద్రాల్లో సంప్రదించాలని తెలిపారు.

పురుగుల నివారణకు జాగ్రత్త పాటించాలి



రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

దేవనకొండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రైతులు వేరుశెనగ, పత్తి సాగులో పురుగుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ఏవో ఉషారాణి సూచించారు. మండలంలోని చెల్లెలచెలిమల, గుండ్లకొండలో మంగళవారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. పంట వేసిన 20 రోజుల్లో పురుగు నివారణకు పిచికారీ మందుతోపాటు, వేప నునె ఎకరాకు లీటరు చొప్పున పిచికారీ చేయాలన్నారు. ఆకుల కిందబాగంలో చల్లితే గుడ్లు పగిలిపోయి పురుగు అభివృద్ధి చెందదన్నారు. వేరుశనగ ఉడల సమయంలో ఎకరాకు నాలుగు బస్తాల జిప్సం చల్లాలన్నారు. ఏఈవో రంగన్న, మల్లికార్జున, అబ్దుల్ ఎంపీఈవో వినయ్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పొదుపుగా నీరు వాడాలి

మద్దికెర, జూలై 15 (ఆంధ్ర జ్యోతి): తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని సర్పంచ్ పద్మావతి, కార్యదర్శి హరికృష్ణ సూచించారు. మంగళవారం బురుజుల గ్రామంలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారు. బోర్లలో ఫ్లోరైడ్ నీరు ఉండడంతో వాటిని వాడడం లేదన్నారు.

సబ్సిడీ విత్తనాలను వినియోగించుకోండి

మద్దికెర, జూలై 15(ఆంధ్రజ్యోతి): రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రెడ్డి, ఎంపీపీ అనిత సూచించారు. మంగళవారం రైతుసవా కేంద్రంలో జొన్న, కంది మినికిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ బండారు సుహాసిని, గూడూరు ధనుంజయుడు, విజయుడు, మల్లిఖార్జున, రవి ఉన్నారు.

తెరుచుకోని బల్లేకల్లు సచివాలయం

ఆదోని రూరల్, జూలై 15 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని బల్లేకల్లు గ్రామ సచివాలయం మంగళవారం ఉదయం 11గంటలు దాటినా తెరుచుకోలేదు. వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన డీవైఎఫ్‌ఐ నాయకులు చిరంజీవి, హుసేన్, రమేష్ సచివాలయానికి తాళం వేసి ఉండడాన్ని చూసి అవాక్కయ్యారు. సచివాలయం వద్ద నిరసన తెలిపారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం

ఆస్పరి, జూలై 15(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పరిశీలకుడు పూల నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

దీపం-2 అందేలా చూస్తాం

మద్దికెర, జూలై 15(ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ల డబ్బులు అందరికీ అందేలా చూస్తామని సివిల్ సప్లై డీ టీ షెహనాజ్ మంగళవారం అన్నారు. ఈ నెల 12వ తేది ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'దీపం-2 నగదు జమ అయ్యేనా' శీర్షికన ప్రచురితమైన కథనాన్ని ఆమె స్పందించారు. ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. వీఆర్వో రంగస్వామి ఉన్నారు.

అధికారులు లేని సమావేశం ఎందుకు?

మద్దికెర, జూలై 15(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు లేకపోతే ఇంక ఎందుకని జడ్పీటీసీ సభ్యులు కాలువ రామకృష్ణ, ఆంజనేయులు, సర్పంచు విజయుడు ప్రశ్నించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనిత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పొలాలకు విద్యుత్ కోతలు వేధిస్తున్నానని విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

చంద్రన్న రాజ్యం వచ్చింది



మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

ఆదోని, జూలై15 (ఆంధ్రజ్యోతి): రాక్షస పాలన పోయి చంద్రన్న రాజ్యం వచ్చిందని సీడ్ కార్పొరేషన్ చైర్మన్, ఆదోని పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. మంగళవారం మండలంలోని నెట్టేకల్లులో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. సీఎం చంద్రబాబు లోటు బడ్జెట్‌తో ఉన్నా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని, తనయుడు లోకేష్ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. ఉమాపతి నాయుడు, గుడిసె కృష్ణమ్మ, రంగస్వామి నాయుడు, చాగి మల్లికార్జునరెడ్డి, మహేష్‌యాదవ్ ఉన్నారు.

తాగునీటి కష్టాలు



ఆటోల్లో తాగునీరు తీసుకెళ్తున్న ప్రజలు

హొళగుంద, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎస్‌ఎస్ ట్యాంక్ ఉన్నా నీటి కొరత తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న సంపు వద్ద నుంచి ఆటోలు, ట్రాక్టర్లలో నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌ను వివరణ కోరగా మోటర్లు కాలిపోవడంతో నీటి సమస్య తలెత్తిందని, త్వరలో పరిష్కరిస్తామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఆలూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించాలని సీపీఎం నాయకులు నారాయణ స్వామి, హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పట్టణంలోని సిద్ధేశ్వర కాలనీ బంగ్లా వెనక కొట్టాల, ఇందిరానగర్, గాంధీనగర్, కోయనగర్‌తో పాటు ఇతర కాలనీల్లో 15 రోజులకు ఒకసారి తాగునీరు వస్తోందన్నారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ దుస్థితి వచ్చిందదన్నారు. షైనా, గోవర్ధన్, విటల్, సేకున్‌బి ఉన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

హాలహర్వి, జూలై 15(ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధితో ఆరికథకాభివృద్ధి. సాధించాలని ఎంపీడీవో వరలక్ష్మి సూచించారు. మంగళవారం హాలహర్వి సచివాలయంలో పీ4 సమావేశం నిర్వహించారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎంపీడీవో వరలక్ష్మి

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తుగ్గలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సింగిల్‌విండో చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముక్కెళ్ల గ్రామంలో సర్పంచ్ సుజాత, మండలాధ్యక్షుడు తిరుపాలు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. రామచంద్ర, మునిస్వామి, శ్రీనివాసులుగౌడు పాల్గొన్నారు.

రెచ్చగొట్టడమే వైసీపీ నైజం..

ప్రజలను రెచ్చగొట్టడమే వైసీపీ నైజమని, అభివృద్ధి చేయడం తమ పార్టీ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షుడు తిరుపాలు నాయుడు అన్నారు. మంగళవారం మాట్లాడుతూ శభాష్‌పురంలో మద్యం విషయంలో ఇరువు గొడవపడ్డారని దానిపై మహిళలపై టీడీపీ నాయకులు దాడులు చేశారని అనడం అప్రజాస్వామికమన్నారు. శ్రీనివాసులుగౌడు, మోహన్ ఉన్నారు.

యువజన నైపుణ్యాల దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం

ఆదోని అగ్రికల్చర్, జూలై 15 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని ఆర్‌ఆర్‌లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రమేష్ నాయుడు లోక్యానాయక్ వృత్తి విద్య నైపుణ్య ఉపాధ్యాయులు రామాంజనేయులు, భార్గవి, ప్రియ హాజరయ్యారు. 2014లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ యువజన నైపుణ్యాల దినంగా ప్రకటించిందన్నారు. హెచ్‌ఎం రవి, వీర చంద్రయాదవ్, శ్రీనివాసులు, నిర్మల మహేశ్వరి, చక్రపాణి ఉన్నారు

సచివాలయాన్ని ఆఫీసుకు కేటాయించవద్దు



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

పత్తికొండటౌన్, జూలై15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 3వ సచివాలయాన్ని డీఎల్‌పీవో ఆఫీసుకు కేటాయించొద్దని స్థానికులు సీపీఎం ఆధ్వర్యంలో అధికారులను వేడుకున్నారు. 11, 12, 13, 14, 15 వార్డులు సచివాలయ పరిధిలోకి వస్తాయని, ఆఫీసుకు కేటాయిస్తే తాము ఇబ్బంది పడతామన్నారు. అనంతరం ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. వెంకటేశ్వరరెడ్డి, రవిచంద్ర, నరసింహ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



నగదును అందిస్తున్న గ్రామ నాయకుడు చెన్నబసప్ప

కౌతాళం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కౌతాళంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామ పెద్దలు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప మంగళవారం రూ.లక్ష నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి, లింగారెడ్డి, హనుమంతప్పలు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి నూతన కట్టడం కోసం దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నామని గ్రామంలో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులకు గ్రామ నాయకుడు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప రూ.లక్ష నగదును విరాళంగా అందజేశారని తెలిపారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్థులు సిద్దు, సోమశేఖర్, కోడిగుడ్ల రామాంజి ఉన్నారు.

పీర్ల నిమజ్జనం



కల్లుకుంటలో నిమజ్జనానికి తరలుతున్న పీర్లు

పెద్దకడబూరు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కల్లు కుంట గ్రామంలో కౌడీ పీర్ల కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం ఉదయం పీర్లను వీధి, వీధినా ఊరేగింపు చేసి పీర్ల వద్ద భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యువకుల చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. సాయంత్రం పీర్లను పురవీధుల గుండా మేళతాళాలతో, డప్పుళ్ల నడుమ నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో ఏలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా సీఐ మంజునాథ్, ఎస్ఐ నిరంజన్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

అరె కటిక సంఘం కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన అరె కటిక సంఘం సభ్యులు

మంత్రాలయం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం తాలుకా ఆకెకటిక నూతన కమిటి ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ అతిథి గృహంలో మంత్రాలయం నియోజకవర్గం లోని అరెకటిక సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. గౌరవ సలహాదారుడు సోమోజీరావు, గౌరవ అధ్యక్షులు నరసింహారావు, తాలుకా అధ్యక్షులు రానోజీ రావు, ఉపాధ్యక్షులు భీమోజీరావు, భర్మోజీరావు, ప్రధానకార్యదర్శి బందోజీరావు, సహాయకార్యదర్శి నరేష్ రావు, కోశాధికారి హుస్సేన్‌జీరావు, తులసీరావులను ఎన్నుకున్నారు. అరెకటిక సంఘం సంక్షేమానికి కృషిచేస్తామని సభ్యులుతెలిపారు.

సహకార సంఘం చైర్మన్ నియామకం



బాధ్యతలు చేపడుతున్న నాడిగేని అయ్యన్న

కోసిగి, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నామినేటేడ్ పదవులకు శుభం కార్డు పలకడంతో టీడీపీ లో కష్టపడ్డ నాయకులకు నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేశారు. అందులో భాగంగానే కోసిగిలోని ఆరవ వార్డుకు చెందిన నాడిగేని అయ్యన్నను ఆర్లబండ సహక సంఘం చైర్మన్‌గా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అదిష్టానంకు పంపాడు. అధిష్టానం కూడా నాడిగేని అయ్యన్న కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో మంగళవారం అర్లబండ సహాకారం సంఘం సిబ్బంది హరి, హేమంత్ కుమార్, ఆధ్వర్యంలో చైర్మన్‌గా నాడిగేనిఅయ్యన్న, డైరెక్టర్‌గా కందుకూరు గ్రామానికి చెందిన కురువ అయ్యన్న, జంపాపురం గ్రామానికి చెందిన చిందానందలు బాధ్యతలు చేపట్టారు. తమకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి రుణపడి ఉంటామని చైర్మన్, డైరెక్టర్‌లు తెలిపారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

గోనెగండ్ల, జూలై 15(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమ విద్యుత్ వాడుతున్న ఇండ్ల పై మంగళవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులు కర్నూలు విద్యుత్ విజిలెన్స్ విభాగం డీఈ ప్రదీప్ ఆధ్వర్యంలో సాగాయి. మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు ఐరన్‌బండ, హెచ్ కైరవాడి, కోడుమూరు గ్రామాలలో దాడులు నిర్వహించారు. 60 మంది అక్రమంగా విద్యుత్ చౌర్యం కు పాల్పడినట్లు వారు కేసులు నమోదు చేశారు. వారికి రూ. 1లక్ష 20,000 ఫైన్ విధించినట్లు విజిలెన్స్ డీఈ ప్రదీప్ తెలిపారు. అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. దాడుల కార్యక్రమంలో ఏడీఏ శోబన్‌ప్రసాద్, ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మిగనూరు రూరల్, జూలై15(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గురుకుల కళాశాలలో తాత్కాలిక పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సౌజన్యలత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఇంగ్లీష్, మ్యాథ్యమెటిక్స్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోపు కళాశాల కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసి కనీసం 50శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు.

జిల్లాలో రేపటి నుంచి వర్షాలు

ఎమ్మిగనూరు రూరల్, జూలై15(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వర్షాలు పడే అవకాశం ఉందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి తెలిపారు. పంటలను సాగు చేసే రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలను సాగు చేసుకోవాలని ఆయన కోరారు.

ఆరుబయటే వంట

- గోనెగండ్లలో 1500 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు వంటశాల కరువు
- చినుకు పడితే విద్యార్థుల కడుపు మాడాల్సిందే
- పట్టించుకోని అధికారులు



గోనెగండ్లలో చెట్ల కింద భోజనం వండుతున్న దృశ్యం



ఆరుబయట కూరగాయలు, ఆకుకూరలు తరుగుతున్న మహిళలు



చెట్ల కింద భోజనాలు చేస్తున్న విద్యార్థులు

గోనెగండ్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్ర మైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నబోజనం ఆరుబయట చెట్ల కింద కొనసాగుతోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పరస్థితి మరింత ఇబ్బందిగా మారింది. వర్షం కురిస్తే ఆపూట వంట వండటం కష్టతరమవుతుండటంతో, విద్యార్థులు ఆకలితో అలమటించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వంట చెట్టు కింద వండుతుండటంతో గాలికి ఆకులు, చెట్టు కొమ్మలు రాలి భోజనంలో పడుతున్న సంఘటనలు చాల జరిగాయి. స్కూలు ఆవరణలో వేప చెట్టు ఉండటంతో ఆకులు, కొమ్మలు రాలి భోజనంలో పడితే అన్నం చేదుగా మారిని సందర్భాలు అనేకం. వంట వండే సమయంలో గాలి కి దుమ్ముదూళి కూడా భోజనంలో పడుతోంది. ఈ కారణంగా భోజనం చేసిన విద్యార్థుల ఆరోగ్యాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. పాఠశాలలో 1500 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి రోజు ఇంత మంది విద్యార్థులకు బోజనం వండుతున్నారు. పలు మార్లు భోజన నిర్వాహకులు అధికారులను వంటశాల ఏర్పాటు చేయమని కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భోజనశాలను మంజూరు చేయాల్సిన అవసం ఎంతైనా ఉంది.

వంటశాల నిర్మించాలి



పాఠశాలలో భోజనం వండేందుకు గాను వంటశాలను నిర్మించాలి. ఆరుబయటనే వండటం వల్ల దుమ్ము దూళి, చెట్టు ఆకులు, కొమ్మలు పడే ప్రమాదం ఉంది. కావున అధికారులు స్పందించి రేకుల షెడ్‌ను మంజూరు చేయాలి.

రహంతుల్లా, భోజన నిర్వాహకులు, గోనెగండ్ల

సమస్యల పరిష్కారానికి కృషి



సమ స్య ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. అయితే ఆరుబ యట బోజ నం చేయడం కొంత ఇబ్బందిగానే ఉంటుంది. కావున రెండు రోజులలో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులు పంపుతాము.

నీలకంఠ, ఎంఈవో, గోనెగండ్ల

ప్రజల చేరువకు ప్రభుత్వం



తుమ్మిగనూరులో టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

కోసిగి, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే ప్రజలకు చేరువ అయిందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మిగనూరు గ్రామంలో టీడీపీ నాయకుడు వారం గోపాల్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, అర్లబండ సింగిల్ విండో చైర్మన్ నాడిగేని అయ్యన్న, జ్ఞానేష్, వక్రాణి వెంకటేష్, చిన్న తాయన్న పాల్గొన్నారు

నందవరం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు కర్నూలు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, టీడీపీ బెస్తా సాదికార కమిటీ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ నగేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సోమలగూడురు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు చంద్ర, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'అరాచకం చేసే సంస్కృతి వైసీపీదే'

గోనెగండ్ల, జూలై 15(ఆంధ్రజ్యోతి): మహిళలపై ఆరాచకం ఆఘాయిత్యాలు చేసే సంస్కృతి ఏ పార్టీదో రాష్ట్ర ప్రజలకు తెలుసు నని మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, సీనియర్ నాయకులు బేతాలబడేసా, పట్టణ అధ్యక్షుడు రహంతుల్లా అన్నారు. గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళల భద్రత గురించి వైసీపీ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో అడ్వకే ట్ చంద్రశేఖర్, శ్రీధర్, రంగస్వామినాయుడు, ఫక్రుద్దీన్, నూరహమ్మద్, బాబునాయుడు, రమేష్‌నాయుడు, రాంపురం రఫీక్, రవితేజ, లక్ష్మికాంత్, శేషాద్రినాయుడు, ఊట్ల రంగస్వామి పాల్గొన్నారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో కర్ణాటక మంత్రి



కర్ణాటక రవాణా శాఖ మంత్రికి మెమెంటో ఇస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగా రెడ్డి మంగళవారం స్వామిని దర్శించుకున్నారు. మహా ముఖద్వారం వద్ద ఆయనకు మఠం ఏఏఓ మాధవశెట్టి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూపర్నిండెంట్ అనంతపురాణిక్, విజయేంద్రాచార్, వ్యాసరాజాచార్, సీఐ రామాంజులు, ఎస్ఐ పాల్గొన్నారు.

శ్రీ మఠానికి రూ.1.08 లక్షలు విరాళం: శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కాలిఫోర్నియాకు చెందిన శంకర్ రాధకృష్ణన్ అనేభక్తుడు రూ.1,08,600 అన్నదానంకు విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు.

నదీతీరం వద్ద హెచ్చరిక బోర్డులు: మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో భక్తుల స్నానాలకు నిషేధం విధించారు. దర్శనార్థం వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు షవర్లను ఏర్పాటుచేశారు. మైకుల ద్వారా హెచ్చరికలు జారీచేస్తూ నదిఒడ్డున బారికేడ్లు ఏర్పాటుచేసి నదిస్నానం నిషేధించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. గజ ఈత గాళ్లు, పుట్టీలు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీసు, మఠం సెక్యూరిటీతో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు.

బీఎల్‌వోలకు ఎన్నిక చట్టాలపై అవగాహన

గోనెగండ్ల, జూలై 15(ఆంధ్రజ్యోతి): బీఎల్‌వోలకు ఎన్నికల చట్టాలపై అవగాహన ఎంతో అవసరం అని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ భవనం నందు బీఎల్‌వోలకు ఒక్క రోజు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ ర ఘువీర, ఎన్నికల ఉపతహసీల్దార్ వలిబాషా, పలు గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి

గోనెగండ్ల, జూలై 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెండింగ్ ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే రూ. 2వేల కోట్లను విడుదల చేయాలని జిల్లా జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న, వైస్ ప్రెసిడెంట్ కల్లూరి చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వందికోన రిజర్వాయర్ ఆయకట్టు సమితి కన్వీనర్ కాశీవిశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో రైతుల సంఘాల నాయకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులలో చైతన్యం నింపేందుకుగాను ఈనెల 20వ తేదీన ఆదోనిలో జిల్లా రైతులతో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ సదస్సుకు హజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మురళినాయడు, దొరబాబు, రంగన్ననాయుడు, వాడాల శేఖర్‌రెడ్డి, చికెన్‌రాజ, ఉపేంద్ర, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న మాచాని సోమప్ప ట్రస్ట్ సభ్యులు

ఎమ్మిగనూరు జూలై15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వతరగతి చదువుతున్న పేద విద్యార్థులకు ట్రస్ట్ సభ్యులు సోమనాథ్, రఘునాథ్ ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తారకేశ్ దని, అతిధిలు లలిత్ కూమార్, శివన్న, కుర్ణి సంఘం పెద్దలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రముఖుల నివాళి

నందవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండల పరిదిలోని ముగతి గ్రామానికి చెందిన ఆనందమ్మ(44) మంగళవారం మృతి చెందారు. ఆమెకు భర్త సర్పంచ్ విరుపాక్షిరెడ్డి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతి చెందిన గోవిందమ్మ ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి భార్య. అలాగే ఎంపీపీ లక్ష్మీదేవి కొడలు కావడంతో నియోజకవర్గనికి చెందిన పలువురు నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపి నివాళి అర్పించారు. వైసీపీ నాయకులు బుట్టా నీలకంఠ, బుట్టా ప్రతుల్, ఎమ్మిగనూరు జగన్మోహన్‌రెడ్డి, మంత్రాలయం నాయకులు ప్రదీప్‌రెడ్డి, కాంతరెడ్డి, సీవి, రాఘవరెడ్డి, నందవరం మండల పార్టీ కన్వీనర్ శివారెడ్డి గౌడు, మాజీ ఎమ్మెల్యే మనవుడు రామకోటిరెడ్డి, మునిపల్ వైస్ చైర్మన్ నజీర్, పాల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సురేష్‌గౌడు, యల్లారెడ్డి, సురేషప్పగౌడు, ప్రకాష్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ ఈరన్నగౌడు, దర్మాపురం గోపాల్, నాగలదిన్నె ఎస్ఏ వహబ్, కడుబూరి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

విజిలెన్స్ ఆకస్మిక దాడులు

- ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు
- రూ. 52 లక్షలు విలువచేసే స్టాక్ అమ్మకాల నిలిపివేత

ఎమ్మిగనూరు, జూలై15(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆయా ప్రాంతాలు, మండలకేంద్రమైన గోనేగండ్లలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనికఖీల్లో రికార్డులు సరిగాలేని అనుమతులు లేని రూ. 52లక్షల విలువచేసే పురుగు మందులు, ఎరువుల అమ్మకాలను నిలిపివేస్తు ఆదేశాలు జారీ చేశారు. విజిలెన్స్ అధికారులు పట్టణంలోని శివసాయి ట్రేడర్స్‌లో అనుమతులు లేని రూ. 8,35,604ల విలువచేసే పురుగు మందులను సీజ్ చేశారు. అలాగే త్రివేణి ఆగ్రో ఎంటర్ ప్రైజెస్‌లో రూ. 42.50లక్షలు విలువచేసే ఎరువులు, శ్రీ రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్స్ దుకాణంలో రూ. 52,844లు విలువ చేసే ఎరువులు, మౌనిక ట్రేడర్స్‌లో రూ. 2.5లక్షలు విలువచేసే ఎరువులకు సంబందించిన రికార్డులు సరిగా లేకపోవటంతో వాటి అమ్మకాలను నిలిపివేస్తు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దుకాణ దారులకు వచ్చిన ఎరువులకు, గోడౌన్‌లో ఉన్న నిలువలకు తేడాలు వచ్చాయని దీంతో ఎరువుల అమ్మకాలు నిలిపివేశామన్నారు. అలాగే శివసాయి దుకాణంలో పురుగు మందులకు సంబందించిన పీసీ లేకుండా ఉన్న పురుగు మందులను సీజ్ చేశామన్నారు. అలాగే ఎరువులు, పురుగు మందలకోసం వచ్చిన రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. తనిఖీలు కొనసాగుతాయాని తెలిపారు. ఇదిలా ఉండగా విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని తెలుసుకున్న కొంత మంది ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు దుకాణాలను మూసివేసి వెళ్లిపోవటం అనుమానాలకు తావిస్తోంది. ఈ తనిఖీల్లో ఒంగోలు ఏడీఏ రమేష్ బాబు, సీఐ నారాయణ, ఎమ్మిగనూరు ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏఓ శివశంకర్, సిబ్బంది పాల్గొన్నారు



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

గోనెగండ్ల: మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఎరువుల దుకాణాలపై మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అందులో బాగంగా పీఎసిఎస్, కిసాన్‌మాల్, లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ షాపులపై ఆకస్మికదాడులు చేశారు. రికార్డుల ను పరిశీలించారు. పీసీ లు ఎన్ని మందులకు ఉన్నాయి. వాటినే అమ్ముతున్నారా లేక అనుమతి లేని మందులను విక్రయిస్తున్నారా.. అని తనిఖీ చేశారు. ఏపీ మార్క్‌ఫెడ్ దగ్గర 2500 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు అమ్మితే కేసులు

నందవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణా-రాయలసీమలను అను సంధానం చేస్తున్న నాగలదిన్నె బ్రిడ్జి దగ్గర మంగళవారం వాహనాలను ఎస్ఐ కేశవ తనీఖీ చేపట్టారు. అలాగే గ్రామాల్లో పాఠశాలల పక్కల దుకాణాల్లో మత్తు పదార్థాలు అమితే కేసులు నమోదు చేస్తామని అయన తెలిపారు. బ్రిడ్జి సమీపంలోని చెక్ పోస్టు దగ్గర వాహనాలలు తనిఖీ చేపట్టారు. పర్మిషన్ లేని 14 వాహనాల పర్మిట్లను పరిశీలించారు. అందులో హెల్మెట్, వాహనాల పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

ఎమ్మిగనూరు, జూలై15(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ నాయకులు నరసింహులు, లలిత్, మున్సిపల్‌కౌన్సిలర్ వీజీఏ దయాసాగర్‌లు అన్నారు. ప్రధాని నరేంద్రమోడి 11ఏళ్ల పాలనపై ప్రజలకు వివరించేందుకు మంగళవారం పట్టణంలోని ఆరో వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బీఎల్ నారాయణ, పద్మావతి, బీఎన్ ఈరన్న, కాశీం, శివ, జట్టప్ప, లోకేష్, ఉరుకుంద, బండా రవిలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రయాణ కష్టాలు



ఆటోపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

కోసిగి, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతకుంట గ్రామంలోని విద్యార్థులు చదవాలంటే రోజు సహసం చేయాల్సిందే. ఎమ్మిగనూరు డిపో నుంచి బస్సులే లేక పోవడంతో నిత్యం వందమందిరి పైగా ఆరోతరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు ప్రమాదకరంగా నిలబడి రెండు వైపుల వేలాడుతూ సాహస ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైన ఎమ్మిగనూరు డిపో నుంచి ఉదయం సాయంత్రం, బస్సు లు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

ఎమ్మిగనూరు జూలై15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివారు ప్రాంతంలో విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని సీపీఎం నాయకులు కృష్ణ, రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. అధికారులు నాణ్యమైన వైర్లు వేసి ప్రజలకు విద్యుత్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోహన్, షేక్షావలి, రంగన్న, బాబు పాల్గొన్నారు.

మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

కౌతాళం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కౌతాళంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి పుష్పలత తెలిపారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

'వలస వెళ్లకండి.. గ్రామాల్లోనే పనులు కల్పిస్తాం'

గోనెగండ్ల, జూలై 15(ఆంధ్రజ్యోతి): వలసలు వెళ్లవద్దని గ్రామాల్లోనే ప్రతి కూలీకి పనులు కల్పిస్తామని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. మంగళవారం అలువాల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. పనులకు ఎంత మంది కూలీలు హజరవుతున్నారని మేటి ని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఏ పనులు చేపడుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాషా, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.